ANDHRA BHOOMI Phone: Editorial — 74083
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. H. 309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111654

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
సంవత్సరానికి	40-00	44 00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

వెలువడింది
జయశ్రీ సచిత్ర మాసపత్రిక ఫిబ్రవరి సంచిక
ఇందులో :
శ్రీయుతులు వింజమూరి శివరామారావు, బోయి భీమన్న, మల్లాది మారిబాబు, మునిమాణిక్యం నరసింహారావు, నవీన్, భమిడిపాటి జగన్నాధరావు, శ్రీవాత్సవ, రాచకొండ విశ్వనాధశాస్త్రి, అవసరాల రామకృష్ణారావు, శ్రీమతులు యద్దనపూడి సులోచనారాణి, తురగా జానకిరాణిగార్ల రచనలతో శ్రీ బొమ్మకంటి సుబ్బారావుగారి సినిమాకై కథ మొదలగు సరికొత్త శీర్షికలతో వెలువడింది.
వివరాలకు : మేనేజరు, జయశ్రీ విజయవాడ-2

సంపుటి 7 : సంచిక 120 ★ సికిందరాబాద్ 11-2-1967 శనివారం ★ 6 పేజీలు : 10 పైసలు

ప్రపంచదృష్టిని మరల్చడమే ఇండియాపై చైనా దుష్ప్రచారలక్ష్యం

పెకింగ్ ఆరోపణలు ఖండిస్తూ భారతప్రభుత్వ స్పష్టీకరణ

ఆధిపత్యానికై సాగుతున్న పోరాటంవల్ల చైనీస్ ప్రజలు దుస్థితికి గురిఅవుతున్నారనిప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ.)

చైనాలో ప్రస్తుతం అధికారం హస్తగతం చేసుకోవడానికై తీవ్రంగానూ, భాహాటంగానూ జరుగుతున్న పోరాటం నుండి చైనా ప్రజల దృష్టిని, ప్రపంచ ప్రజల దృష్టిని మరల్చడానికై అది భారతదేశంపై నిర్విరామంగా దుష్ప్రచారం చేస్తున్నదని భారత ప్రభుత్వం నేడు ఆరోపించింది.

భారతదేశంలోని "విశాల భూభాగం" పై తనకు హక్కు ఉన్నదనీ "ఆత్మరక్షణకోసం దాడిని త్రిప్పికొట్టే హక్కు" ఉన్నదనీ మరొకసారి చెబుతూ. గత సంవత్సరం మేనెల 4వ తేదీన చైనా పంపిన పత్రాన్ని త్రోసివేస్తూ భారతదేశం ఈ ఆరోపణ చేసింది.

చైనా భారతదేశంపై దుష్ప్రచారం చేస్తున్నదనీ. భారత ఆచరణాత్మక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొంటున్నదనీ ఫిబ్రవరి 2వ తేదీన ఇక్కడి చైనా దౌత్య కార్యాలయానికి అందజేసిన పత్రంలో భారత ప్రభుత్వం పేర్కొన్నది.

ప్రస్తుతం చైనాలో అధికారం హస్తగతం చేసుకోవడానికై జరుగుతున్న పోరాటంవల్ల అశాంతి హింసాకాండ పెచ్చుపెరిగి అక్కడ కాలంగా ప్రజుత్వదలచుకొన్న లక్షలాది ప్రజల జీవనం దుర్భరమై పోయిందనీ. ఈ స్థితినుండి ప్రపంచ ప్రజల దృష్టిని మరల్చడానికే చైనా ఇటువంటి ప్రచారం చేస్తున్నదనడం మప్పష్టమేనని ఈ పత్రం పేర్కొన్నది.

చైనాలోని ప్రస్తుత సంఘటనలపై భారతప్రభుత్వం వ్యాఖ్యానం చేయడం, లేదా ఆ సంఘటనలగురించి చేరుగా పేర్కొనడం ఇదే మొదటిసారి అని పరిశీలకులు భావిస్తున్నారు.

భారత, సిక్కిమ్ దేశాలమధ్యగల "ప్రత్యేక, మహాయావ" సంబంధాలను చెడగొట్టడానికై చైనా చేస్తున్న "దుష్ప్రయత్నాలను" కూడా ఈపత్రం ఖండించింది.

ఈ దురుద్దేశ్యంతోనే చైనా చుంబి లోయలో సైన్యాలను సమీకరించిందనీ సరిహద్దుదాటి భారత భూభాగంలోనికి అక్రమంగా చొరబడుతున్నదనీ ఈ పత్రం పేర్కొన్నది.

పొరుగు దేశాలతో స్నేహం, సమానతా పూర్వకసంబంధాలు నెరపుకొంటామన్న చైనా కల్లలొల్లి కబుర్లకు ఎవ్వరూ మోసపోరు. టిబెట్ లో స్వాతంత్ర్యాన్ని కౌరంగా అణచివేయడం, చైనాకు తోడ్పడిన టిబెట్ వాయకులకు కూడా ద్రోహంచేయడం చైనా విధానికి ప్రత్యక్ష నిదర్శనం అని కూడా ఈ పత్రం పేర్కొన్నది.

భారత దేశంలోని విశాలమైన భూభాగంపై చైనాకు హక్కు ఉన్నదన్న వాదనను అదివరకే తిరస్కరించాము. "ఆత్మరక్షణకోసం దాడిని త్రిప్పికొడతా"మన్న వాదన భారత దేశంపట్ల చైనా దురాక్రమణ తత్వంతోనూ, దుర్బుద్ధితోనూ ప్రవర్తిస్తున్నదనడానికి ప్రత్యక్ష నిదర్శనం అని కూడా ఈ పత్రం స్పష్టం చేసింది.

మావో వ్యతిరేక పోరాటం పట్ల రష్యా సానుభూతి

ప్రధాని కొసిగిన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

"మావో నియంతృత్వ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న" చైనా ప్రజలపట్ల సోవియట్ ప్రభుత్వానికి సానుభూతి ఉన్నదని ప్రధాని కొసిగిన్ అక్కడ ప్రకటించారు.

రైల్వేలపై విధ్వంసక చర్యలు జరిపేవారికి మరణ శిక్ష

చట్టం సవరించాలని ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

విధ్వంసక చర్యలు జరిపేవారికి మరణశిక్ష విధించే అవకాశం కల్పించేందుకై రైల్వేల చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

రైలుమార్గాలను ధ్వంసంచేసి ఉద్దేశపూర్వకంగా రైలు ప్రమాదాలు కల్పించడం పెరుగుతున్నందున ఈ నిర్ణయం గైకొనడం జరిగింది. ఈ నేరానికి ప్రస్తుతం యావజ్జీవ కారాగారశిక్ష మాత్రమే విధిస్తున్నది.

గత 8 నెలల్లో విధ్వంసక చర్యల ఫలితంగా సంభవించిన రైలు ప్రమాదాలలో వందలాదిప్రయాణీకులు మరణించడమో గాయపడటమో జరిగింది.

1971 అనంతరం గాయితీలతో గోధుమ దిగుమతిపద్ధతికి స్వస్తి

ఈలోగానే ఆహార స్వయంసమృద్ధి సాధనకు తగు చర్యలపై కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధనకు నిర్ణయించిన గడువు (1971) అనంతరం రాయితీలతో విదేశాల నుండి గోధుమల దిగుమతి కొనసాగించరాదని కేంద్ర మంత్రివర్గం నేడు దృఢనిర్ణయం గైకొన్నది.

1967-68లో ఆహారోత్పత్తి పెంపుదలకు బృహత్తర కార్యక్రమాన్ని స్థూలంగా రూపొందించటంకూడా జరిగింది.

ప్రధాని ఇందిరాగాంధీ నివాసగృహంలో నేడుజరిగిన మంత్రివర్గసమావేశం అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. 1971 అనంతరం రూపాయలలో చెల్లించే పద్ధతిపై అమెరికా నుండి గోధుమలను దిగుమతి చేసుకోవడానికి స్వస్తి చెప్పాలనేదే ఈ నిర్ణయంలోని సారాంశం.

తమనుండి గోధుమలను కొనుగోలు చేసే దేశాలు తమ కరెన్సీలకు మారుగా జాలర్లలో చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టాలని అమెరికా నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

పి. ఎల్. 480 ఒప్పందాల స్థానే ఆహార సహాయం ద్వారా శాంతి రక్షణ పథకాన్ని అమెరికా రూపొందించింది.

ఇప్పటినుండి వచ్చే జూన్ మాసాంతంలోగా అమెరికా సరఫరా చేయనున్నట్లుగా గత వారంలో అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించారు. ఈ ధాన్యానికి మాత్రం పూర్వపు పి. ఎల్. 480 ఒప్పందాల సరళిలోనే రూపాయలలో చెల్లించవచ్చునని అమెరికా అంగీకరించింది. ఈ 20 లక్షలటన్నుల ధాన్యం సరఫరా విషయంపై కొత్త ఒప్పందం సరఫరాలపై చర్చలు జరుగుతున్నాయి. ఒప్పందంపై వచ్చేవారంలో సంతకాలు చేయడం జరుగుతుంది.

మంత్రివర్గం సమావేశంలో నేడు దేశ ఆర్థిక వ్యవసాయ పరిస్థితి గురించి క్లుప్తంగా సింహావలోకనం చేయడం జరిగింది. రాబీ పంటద్వారా లభించే పలసాయం విషయంలో పరిస్థితి నిరాశాజనకంగానే ఉన్నట్లు అధికార వర్గాలద్వారా తెలిసింది.

కానున్న సంవత్సరం వ్యవసాయ రంగంలో అనుసరించవలసిన విధానానికి ఎక్కువగా పంట రాబడినిచ్చే రకాల విత్తనాల వాడకం, ఎరువుల సమృద్ధిగా వాడటం ప్రాతిపదికగా చేయడం జరిగింది.

ఎక్కువపంట రాబడినిచ్చేవిత్తనాల వల్ల ఇతోధికఫలితాన్ని సాధించటానికై 1967-68 సంవత్సర కాలంలో వాటివాడకాన్ని 150లక్షల ఎకరాలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వర్తమాన సంవత్సరంలో ఈరకాల విత్తనాలను 62 లక్షల ఎకరాల మేరలోమాత్రమే వాడటం జరిగింది.

ఈ విత్తనాల కార్యక్రమానికి తోడుగా ఒకటిమించిన పంటలనువండించే

(మిగతా 6వ పేజీలో)

20 లక్షల స్టెర్లింగ్ మేరకు నార్వే ఆర్థిక సహాయం

ఆస్లో, ఫిబ్రవరి 10 (రాయిటర్)

భారత దేశానికి రానున్న ఐదేండ్ల కాలంలో 20 లక్షల స్టెర్లింగ్ మేరకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించినట్లు నార్వే ప్రభుత్వం నేడు ప్రకటించింది.

నార్వేసహాయంతో భారత దేశంలో తలపెట్టిన వివిధ ప్రాజెక్టులకు ఈ నిధులను ఉపయోగిస్తారు. ఇందులో మత్స్య పరిశ్రమకు లభిస్తుంది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వ సిబ్బంది సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్స్

భోపాల్, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సోమవారంనుండి వారం రోజులసమ్మె ప్రారంభించనున్నారు. కేంద్రసిబ్బందితోసమానంగా కరువుభత్యం కావాలని ఉద్యోగులు కోరుతున్నారు.

రాష్ట్రంలోని నాన్ గెజిటెడ్ సిబ్బంది ఆందరికి వర్తించే విధంగా అత్యవసర సర్వీసులలో సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం నేడు ఆర్డినెన్స్ జారిచేసారు.

నిర్బంధాన్ని పునరాలోచించుకోవలసిందనీ. ఎన్నికలకు భంగంకలిగే రీతిలో సమ్మెకు తలపడితే కఠిన వైఖరి అవలంబించడం జరుగుతుందనీ రాష్ట్ర ప్రభుత్వం నేడు హెచ్చరిక చేసింది.

ఎన్నికల సభలో విద్యార్థి మరణం

హోషియార్ పూర్, ఫిబ్రవరి 10

గఢ్శంకర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిన్నరాత్రి జరిగిన ఒక ఎన్నికల సభవద్దఒకవిద్యార్థిని కాల్చిచంపారు

కర్నూలు ఆసుపత్రిలో చేరడానికై సంజీవయ్య ప్రయాణం

పోలింగ్ తేదీకిముందు పోటర్లను చూడాలని ఆకాంక్ష

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (పిటిఐ)

జనవరి 27వ తేదిన జరిగిన కారు ప్రమాదంలో గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేంద్ర పరిశ్రమలశాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేటి సాయంకాలం కర్నూలుకు బయలుదేరారు.

శ్రీసంజీవయ్య కర్నూలు లోక్ సభ స్థానానికిపోటీ చేస్తున్నారు. కర్నూలులో పోలింగ్ జరిగే రోజు ఫిబ్రవరి 15వ తేదీ కంటే ముందుగా అక్కడ ఉండాలని తన కోరిక అని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు. ఆయన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరుతారు.

శ్రీసంజీవయ్య ఉషారుగానే కనిపించారు. 1952లో తాను మంత్రి అయినప్పటి నుండి వోటర్లు తనపై దయ చూపుతూ వేఉన్నారని ఆయనఅన్నారు.

శ్రీసంజీవయ్య చాలా బాగా కోలుకొన్నారని ఆయన కంటికి వైద్యం చేసిన సరోజినీదేవి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివారెడ్డిచెప్పారు.

ఇందిరాగాంధీకి స్వల్ప శస్త్రచికిత్స

బాగానే కోలుకొంటున్నా, కొద్దిరోజుల విశ్రాంతి అవసరమని డాక్టర్ల సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

బుధవారంనాడు భువనేశ్వర్ లో జరిగిన ఎన్నికల సభలో గాయపడిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శస్త్రచికిత్స చేయించుకోవడానికై నేటి సాయంకాలం వెల్లింగ్టన్ ఆసుపత్రిలో చేరారు.

నేటి ఉదయం ఆమెను వెల్లింగ్టన్ ఆసుపత్రిలోని ఒక డాక్టర్ల బృందం పరీక్షించింది. ఆమె గాయానికి మరికొన్ని ఎక్స్‌రే ఫొటోలు తీశారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ఇంటిలోనే ఉండి ప్రభుత్వ వ్యవహారాలు చూసుకొన్నారనీ, ఆమె త్వరితంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వచ్చిన సందేశాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉత్తరాలు వ్రాశారనీ, ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

దేశంలోని అన్ని ప్రాంతాలనుండి విదేశాలనుండి నేడుకూడా సందేశాలు వస్తున్నాయి.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేటి ఉదయం శ్రీమతి ఇందిరకు ఒక పుష్పగుచ్చాన్ని పంపించారు.

గ్రీస్ రాణి ఫ్రెడరికాకూడాసందేశం పంపించారు.

శస్త్రచికిత్స చేయించుకోవడానికై ఆసుపత్రికి బయలుదేరేముందు శ్రీమతి ఇందిర తన ఇంటిలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నేటి ఉదయం వైద్యులు పరీక్షించిన తరువాత "నేను బాగానే ఉన్నాను" అని ఆమె పి.టి.ఐ కి చెప్పారు.

ఆమె ముక్కుకు కట్టిన కట్టును విప్పివేశారు. "నేను ఎలా కనిపిస్తున్నానో నాకు తెలియదు, కాని నేను బాగానే ఉన్నానని అనుకొంటున్నాను" అని ఆమె చెప్పారు.

కర్నల్ ఆర్.డి. అయ్యర్, డాక్టర్ పి.కె. దొరైస్వామి, డాక్టర్ కె.పి. మాధుర్ ప్రభృతులు ఆమెను పరీక్షించారు.

ప్రస్తుత సూచనలనుబట్టి శ్రీమతి ఇందిర ఆదివారం, సోమవారం తన నియోజకవర్గం రాయబరేల్లిలో పర్యటించవచ్చునని తెలుస్తున్నది

ప్రత్యర్థి సందేశం

శ్రీమతి ఇందిరాగాంధీతో రాయబరేల్లిలో పోటీచేస్తున్న ప్రత్యర్థి శ్రీ రవీన్ చంద్రవేరీ ఆమెకు గాయం తగలడం గురించి ఆందోళన వ్యక్తంచేశారు.

(మిగతా 6వ పేజీలో)

రానున్న ఎన్నికలలోకాంగ్రెస్‌పార్టీ అప్రతిహత అధికారం తీవ్రంగా దెబ్బతినడం తథ్యం

మితవాద కమ్యూనిస్టు నాయకుడు డాంగే అతివాద ప్రముఖుడు నంబూద్రిపాద్‌ల జోస్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (యు.ఎస్.ఐ)

ఇక కొలదిరోజుల్లో జరుగనున్న జనరల్ ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ పలుకుబడి "తీవ్రంగా దెబ్బతింటుంది" అని అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు రెండింటి అగ్రనాయకులు ఒకే విధమైన అభిప్రాయం వ్యక్తంచేశారు.

యు.ఎస్.ఐ. వార్తాసంస్థ మితవాద కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎ. డాంగే, అతివాద కమ్యూనిస్టు నాయకుడు నంబూద్రిపాద్ ఉభయులతోనుజరిపినప్రత్యేకఇంటర్వ్యూలో వారు పై అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల ఫలితాలను గురించి తమ అంచనాలను, తదుపరి రాగల రాజకీయ పరిణామాలను గురించి తమ అభిప్రాయాలను వారు వ్యక్తంచేశారు.

కేరళలో వామపక్షాల ఐక్యసంఘటన విచ్ఛిన్నం చేస్తున్నప్పటికీ కూడా ఆ రాష్ట్రంలోని రెండు ఐక్యసంఘటనల చేతుల్లో కాంగ్రెస్ వోడిపోయి తీరాలి అన్నారు.

రెండు మూడు రాష్ట్రాలలో మితవాద అభివృద్ధి నిరోధక పక్షాల చేతుల్లో కాంగ్రెస్ వోడిపోవచ్చు.

పార్లమెంటులో అయినా సురక్షితమైన మెజారిటీ కాంగ్రెస్‌కు లభిస్తుందని ఖచ్చితంగా చెప్పలేదు.

ఇ.ఎమ్.ఎస్:- నా స్వరాష్ట్రంలో ప్రచారంలోపూర్తిగా నిమగ్నమైపోయినందున. దేశం వివిధ ప్రాంతాలలో ఎన్నికల ఫలితాలను గురించి అంచనాలు చెప్పడానికి సాహసించజాలను. 1965 ఎన్నికల తరువాత ఎన్నికలలో వచ్చిన స్థానాలైనా కాంగ్రెస్‌కు ఈ పర్యాయం లభించబోవనేది నిస్సందేహం.

7 వామపక్షాల ఐక్యసంఘటన అత్యధిక మెజారిటీలో కాపాడగలదా, పార్టీ

(మిగతా 6వ పేజీలో)

రాష్ట్రంలో వివిధ పార్టీల బలాబలాల పరిశీలన-4

గుంటూరు జిల్లాలో పార్టీల కంటె వ్యక్తుల పలుకుబడి ప్రాముఖ్యం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు

"కాంగ్రెస్ గెలుస్తుం దంటారా?"

"ఏమో! కాంగ్రెస్‌వారే కాంగ్రెస్ వారిని ఓడించాలని కంకణం కట్టుకుని కూర్చుంటే ఏమౌతుందో ఎలా చెప్పగలం."

రాష్ట్రంలో సర్వత్రా వినవచ్చే ఈ సమాధానమే గుంటూరు జిల్లాలో కూడా వినిపిస్తున్నది.

రాష్ట్రంలోకెల్లా అత్యధిక జనాభా కలిగిన జిల్లా గుంటూరు కొత్త జనాభా లెక్కల ప్రకారం గుంటూరు జిల్లా జనాభా 30 లక్షలు 970 గ్రామాలలో ఉంటున్న 25 లక్షల మందిని మినహాయిస్తే మిగతా ఐదు లక్షల మంది పట్టణ వాసుల క్రింద లెక్క.

కులమే బలం

ఆంధ్ర రాజకీయాలలో కొట్టవచ్చినట్టుకనపడే(అవ)లక్షణం కులాభిమానం. గుంటూరు జిల్లాకు సంబంధించినంత మట్టుకు పార్టీలకు పార్టీ గుర్తులకు ఒక అర్థంగాని విలువగాని లేవంటే అతిశయోక్తికాదు. ఎలెక్షన్ కమిషన్ అంటూ ఒకటి ఉందిగనుకనే గుర్తుల ప్రసక్తి. వద్దన్నా కావాలన్నా ప్రతి అభ్యర్థికి ఒకగుర్తు కేటాయించిగాని వూరుకోదు. అంతకు మించి ఎన్నికల గురుకు ప్రాముఖ్యమే లేదు. కులం ఒక్కటే ఇక్కడ బలం. పచ్చిమార్క్సిస్టు కమ్యూనిస్టులు స్వతంత్ర పార్టీవారి వంటి మహామితవాదులకు ఓట్లు వేయమని ప్రచారం చేస్తుంటే మరో చోట వీరు వారి వరసన నిలబడి ఒట్లడగటాన్ని గుంటూరుజిల్లాలో ప్రత్యక్షంగా చూడవచ్చు కులంఒకటైపై లేకాలు, పార్టీల అడ్డుగోడలు ఎక్కడి పక్కడ కూలిపోతాయి. కాకపోతే గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి కొత్త రఘురామయ్యకు మితవాద అతివాద కమ్యూనిస్టులు గాని, స్వతంత్రపార్టీ వారుగాని పోటీ పెట్టకపోవడంలో ఆంతర్యంఏమనిచెబుతాము?

కాదంటే సరా?

అతివాద కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులలో ఒకరైన నూకినేని బసవపున్నయ్య గారిని ఒకానొక బహిరంగ సభలో ఎవరో ఇదే మాట నిలదీసి అడిగారు. "ఇంకా చాలా పోట్ల కూడా మేము అభ్యర్థులను నిలబెట్టలేదు. దాని కేముంది?" అంటూ కప్పదాటు చేయడంతప్పించి ఆయన సంతృప్తికరమైన సమాధానంచెప్పలేకపోయారు రఘురామయ్యగారిమీద ఇంకొకవాదు కూడా ఉంది. అదేమిటంటే తనను

(మిగతా 4వ పేజీలో)

నగరంలో ముషాయిరా గానకచేరీలతో ఎన్నికల ప్రచారం

హైదరాబాదు, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

నగర నియోజక వర్గాలనుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ప్రచారం వివిధ రీతులలో కొనసాగుతున్నది. వోటర్ల దృష్టిని ఆకర్షించడానికైవారు సభలు సమావేశాలు జరపడంతో పాటు వినోద కార్యక్రమాలను కూడా భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు

తెలుగు, ఉర్దూ మాట్లాడే వోటర్లు నివసిస్తున్న ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుర్రకథలు, ముషాయిరాలు ముమ్మరంగా కొనసాగుతున్నవి. ఎన్నికల ప్రచారం పరాకాష్ఠ జరిగేరోజున్న ప్రదేశాలలో సంగీత కచేరీలు చేస్తున్న గాయక బృందాలలోని నవయువకులు తాజాచలనచిత్రాలలోని పాటలు యుగళ గీతాలు పాడి (వోటర్లను) శ్రోతలను మెప్పించడానికి ప్రయత్నిస్తున్నారు.

ఎన్నికలలో పోటీచేస్తున్న ప్రతి అభ్యర్థి వోటర్ల దృష్టిని ఆకర్షించడానికై వినోదకార్యక్రమాలనుఏర్పాటు చేసే విషయంలోకూడా తనప్రత్యర్థితో పోటీ పడడం జరుగుచున్నది. ఎన్నికలు జరిగే గడువు తేదీ దగ్గరపడుతున్నకొద్దీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం క్రమేణా వేగాన్ని సందుకొంటున్నది.

చార్మినార్ నియోజక వర్గంలో హోంమంత్రి పాదయాత్ర

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

రాష్ట్ర హోంమంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ తాను పోటీచేస్తున్న చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వోటర్లను కలుసుకోవడానికి వెళ్లే సమయంలో సైకిల్ రిక్షాను మాత్రం కదాచితుగా ఉపయోగిస్తున్నారు.

ఎన్నికలప్రచారం నిమిత్తం ప్రభుత్వ కార్లను ఉపయోగించరాదని రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు గైకొన్న నిర్ణయాన్ని ఆయన ఆక్షరాల పాటిస్తున్నారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం తన మిత్రుడుఇస్తానన్న కారును వాడుకొనడానికిగాని సైకిల్ రిక్షాను అద్దెకు తీసుకొనడానికిగాని మంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ ఇష్టపడడంలేదు. ఐదుగురు ప్రత్యర్థుల తీవ్రపోటీని ఎదుర్కొంటున్న రాష్ట్ర హోంమంత్రి ప్రతి వోటరును స్వయంగా కలుసుకొనడానికై నిత్యం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో పాదచారియై తిరగాడుతున్నారు.

సౌదీ అరేబియా రాజు ఆస్తుల స్వాధీనానికి ఈజిప్టు ప్రభుత్వ చర్య

కైరో, ఫిబ్రవరి 10 (రాయిటర్)

సౌదీ అరేబియా రాజు సైలీక్ తమ దేశంలో ఉన్న ఆస్తులను, బ్యాంకులలో ఉన్న ధనాన్ని ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం నేడు స్వాధీనపరచుకున్నది రాజ కుటుంబీకుల ఆస్తులకు కూడా ఈ ఉత్తర్వు వర్తిస్తుంది.

విజయవాడ కమ్యూనిస్టు అభ్యర్థి రిట్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (పిటిఐ)

విజయవాడ (తూర్పు) అసెంబ్లీ నియోజకవర్గ మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి, న్యాయమూర్తి శ్రీ కుమరయ్య నేడు విచారించి తీర్పును నిలుపుదల చేసారు

విజయవాడ తూర్పు నియోజకవర్గ వోటర్ల జాబితాలలో తేడా 7,000 పేరులను విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వోటర్ల జాబితాలో చేర్చవలసిందని చీఫ్ ఎలెక్షన్ అధికారుడు విజయవాడ ఎలక్టోరల్ రజిస్ట్రేషన్ అధికారుకు జారీ చేసిన ఉత్తర్వును వ్యతిరేకిస్తూ దానిని రద్దు చేయవలసిందని శ్రీ రాజగోపాలరావు రిట్ పిటిషన్‌లో కోరారు.

పిటిషనర్ శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు విజయవాడ నుండి పోటీ పడుతున్న కమ్యూనిస్టు దినపత్రిక 'విశాలాంధ్ర'కు సంపాదకుడుగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ప్రయోజనం చేకూర్చడానికై చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ విజయవాడ తూర్పు నియోజకవర్గం వోటర్ల జాబితాలోని పై భాగాలను పట్టణ పశ్చిమ నియోజకవర్గం వోటర్ల జాబితాకు బదిలీ చేయవలసిందని ఆదేశించారనీ ఈవిధంగా వోటర్ల జాబితా భాగాలను బదిలీ చేయమని ఆదేశించే అధికారం ఆయనకు లేదని శ్రీ రాజగోపాలరావు రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

కొలంబియాలో భూకంపం: 75 మంది మృతి

కమ్యూనికేషన్ సౌకర్యాలకు అంతరాయం

బొగోటా, ఫిబ్రవరి 10 (రాయిటర్)

కొలంబియాలోని బొగోటాలోనూ ఇతర ప్రాంతాలలోనూ నిన్న తీవ్రమైన భూకంపం సంభవించిన కారణంగా సుమారు 75 మంది మరణించారు.

గత అర్ధశతాబ్దంలో ఇంత తీవ్రంగా ఎన్నడూ ఇక్కడ భూకంపం సంభవించలేదు. 40 సెకండ్లపాటు భూమి కంపించింది. ఈ ప్రకృతి వైపరీత్యంవల్ల అధిక సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు.

కొలంబియా రాజధాని అయిన బొగోటా నగరంలో ప్రజలు భయభ్రాంతులై వీధులలోకి పరుగెత్తారు.

అట్లాంటిక్ కోస్తాప్రాంతంలోనే కాక ఇతర పెద్ద నగరాలలో కూడా భూమి కంపించింది. వార్తాప్రసార సౌకర్యాలకు అంతరాయం ఏర్పడిన ఫలితంగా ఎంత జననష్టం సంభవించినదో తెలియలేదు.

జపాన్‌లో పోటీ కమ్యూనిస్టుపార్టీ స్థాపన

టోక్యో, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీ పేరుతో నేటినుండి రెండవ కమ్యూనిస్టు పార్టీ పనిచేయడం ప్రారంభించింది.

జపాన్ ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీని రెండు సంవత్సరాల క్రితం పెకింగ్ రెండు ముక్కలుగాచీల్చింది. పెకింగ్-మాస్కోల మధ్య జరుగుతున్న అంతర్ కమ్యూనిస్టు ప్రపంచం వ్రచ్చన యుద్ధానికి అంగీకరించని పలువురు నాయకులను పెకింగ్ అనుకూలనాయకత్వం పార్టీ నుండి బహిష్కరించడంతో ఈ చీలిక ప్రారంభమైంది.

కాని గత 18మాసాలుగా ముఖ్యంగా మావో "సాంస్కృతిక విప్లవం" ప్రారంభమైనప్పటినుండి జపాన్ కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ధోరణి నవలంబిస్తూ వచ్చింది. దీనిని ఇప్పుడు పెకింగ్ అధికారికంగా ఖండిస్తున్నది.

పంచాంగం
శనివారం, ఫిబ్రవరి 11

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మాఘమాసం శుక్ల పక్షం తిథి పాడ్యమి రా 7-56 నిః వరకు. తదుపరి తదియ. నక్షత్రం మధ్యాహ్నం గం 2-32 నిః వరకు. తర్వాత పూర్వాభాద్ర. వర్జ్యం రాత్రి గం 9-31 నిః నుండి గం 11-18 నిః వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయము ప్రయాణము లకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకు లేవన్నకూ, గృహారంభమునందు మూర్పులకూ, క్షౌరాదిరంగ సంబంధవిషయములకూ, అంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము.

మధ్యాహ్నం పాయం సమయముల బహిరంగ పత్రికలకూ, స్త్రీకు లేవన్నకూ వ్యాపారపు ఒప్పందములకూ, గృహారంభములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

వ్యాపార రంగము:- వేడి బంగారము. ప్రతి, జనవరి, స్టాకులు తీర్ల ధర హెచ్చును. నూనెలు, నూనె గింజలు యథాతథముగానుండును.

ఆంధ్రభూమి

శనివారం, 11 ఫిబ్రవరి, 67

ఏయ వంతులు నిజకార్య
ప్రయోజనములను సేయు వను లన్యులు మా
కలు సేనిరి వీరనుచున్
ప్రియమందగ సేయుదురు భరిత కౌశలులై.

—మంచన (తెయూరబాహు చరిత్ర)

వంటింట్లో పొగ: వీధిగదిలో సంగీతం

ఢిల్లీ నుండి వెలువడే ఒకానొక సుప్రసిద్ధ వారపత్రిక నేటి జాతీయ దృశ్యాన్ని ఉద్వేగ రహితంగా విహంగావలోకనం చేస్తూ నిజమైన మేధావులందరినీ కదల్చవలసిన ఒక భావాన్ని వెలువరించింది.— "ఇన్ని కోట్ల మంది ప్రజానీకం (రమారమి 28 కోట్లు) ఇంత స్వల్ప విషయాన్ని నిర్ణయించడంకోసం మొత్తందేశాన్ని అట్టడుగునుండి మధించే బ్రహ్మాండ ప్రయత్నం మున్నెన్నడూ జరిగినట్లు చరిత్రలోనే కానరాదు." అని వ్యాఖ్యానించింది.

ఆ "స్వల్పవిషయం" ఏమిటి? వచ్చే ఐదేళ్లలోను మన దేశాన్ని ఏ పార్టీ పరిపాలించాలో నిర్ణయించడానికి ఏర్పాటైన ఎన్నికల బ్రహ్మాండ కార్యక్రమం.

అది స్వల్ప విషయంగా చిత్రించడం నిజానికి ఆనందర్హమైన వ్యాఖ్యానం. ఐదేళ్లపాటు భారతదేశమంతటి బృహత్తర దేశాన్ని పరిపాలించే హక్కును ప్రజలనుండి పొందడం సామాన్య విషయం కాదు; స్వల్పవిషయం అంతకన్నా కాదు. అంతకన్న ప్రముఖసమస్య ఏముంటుంది?

వ్యాఖ్యాతకు అంతమాత్రం తెలుసు. ఆపాటి ఇంగితజ్ఞానం కూడా లేకండా వ్రాయలేదు. తొందరపాటుతో ఖండించకండా, వ్యాఖ్యాత భావాన్ని లోతుగా, నిష్పాక్షికంగా సహృదయతతో పరిశీలించడం యుక్తం.

రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు జరిపితీరాలి.

ఐతే- అధికారపార్టీగాని, ప్రతిపక్షాలుగాని, జనావళి తమ తమ నిర్ణయాలకు రావడానికి ఏవిధంగా తోడ్పడుతున్నవి? ఇవాళ దేశాన్ని పీడిస్తున్న అసలు సమస్యలేమిటి? వాటిని అధిగమించడానికి శాస్త్రీయమైన పరిష్కార మార్గాలేమిటి? పార్టీలలో ఒక్కటికూడా మౌలికంగా, శాస్త్రీయంగా ఆలోచించి ప్రజలకు సుబోధకంగా చెప్పలేకపోతున్నవి. కాంగ్రెస్ పార్టీ వారు సమస్యల జోలికి పోకండా, ప్రతిపక్షాలను ఓడించవలసిందని ప్రజల చెవులు గింగురుమనేటట్లు అరుస్తున్నారు. అంతకు మించి చెప్పడానికి వాళ్లకేమీలేదు. ప్రతిపక్షాలను చూడబోతే ఎవరి మతం వారిది. కొందరు వీరవైష్ణవులు; మరికొందరు వీరశైవులు. కాకపోతే మరొక మతస్థులు.

అందరి సంచీలలోనూ కాయితాలున్నాయి. ఎందుకవి? కాయితాలు కడితే సమస్యలు పరిష్కారమౌతాయా?

వైజ్ఞానిక దృష్టి ఎవరిలోనూ లేదు. కాంగ్రెస్ అసమర్థత అందరికీ తెలుసు; ఐతే ఎవరికి వోటు వేయాలి? ప్రతిపక్షాలన్నీ కలసి కాంగ్రెస్‌ను సంపూర్ణంగా ఓడించాయని మాటవరసకనుకుందాము. అప్పుడేం జరుగుతుంది? వీళ్లైతే అధికారపార్టీని మార్చాలని ప్రజలకు గాఢమైనకోర్కె ఉంది. కాంగ్రెస్‌తో అందరూ విసుగెత్తిపోయారు. ఐతే అధికారాన్ని ఎవరికి అప్పగించడం?

సరిగ్గా ఆవిషయమే తేలలేదు. పార్టీలన్నీ తమతమ రంధోళ్లను చెవులు చిల్లులు పడేటట్లు వాయిస్తున్నవిగాని వోటర్ల బాధను అర్థంచేసుకునే స్థితిలోలేవు.

పిట్టకథలో కుర్రవాడివలె వోటరు బాధపడుతున్నాడు. సామాన్యమైన మధ్యతరగతి యింట్లో ఒక బాలుడు— పదేళ్లలోపువాడు— వంటింట్లో తల్లిదగ్గిర కూర్చున్నాడట. వంటిల్లు చిన్నది; వంటచెరుకు వినియోగంవల్ల దట్టంగా పొగకమ్మి కుర్రవాడిని, ఊపిరి సలపనీయడంలేదు. వాడి బాధ చూడలేని తల్లి కొంచెం చికాకుపడి. "పొగలో కూర్చుని బాధపడేకంటే వీధిగదిలోకి పోరాదురా!" అని గదమాయించింది. కుర్రవాడు ఎలాగో గుక్కతిప్పుకుని.—"అక్కడ వాన్న పాట పాడుతున్నాడమ్మా!" అన్నాడట. నాన్న సంగీతం అంత కర్ణకఠోరంగా ఉంది!

ఏది ఎక్కువ బాధో తెలియక కుర్రవాడు అవస్థపడుతున్నాడు!

అందుకే నేటి వోటరు విత్తరపడి చూస్తున్నాడు. ఎవరిని వరించాలి? ఎందుకు వరించాలి? తేల్చుకోవడం అతి కష్టం. సలహా చెప్పడం అంతకన్నా కష్టం. పార్టీల ప్రసక్తి లేకండా అభ్యర్థుల సౌశీల్యాన్ని బట్టి వరించాలని కొందరు బుద్ధిమంతులు సూచిస్తున్నారు అది ఒక పద్ధతి; బహుశా మంచిదే కావచ్చు. అధికార పార్టీలో సహుషులూ, అవినీతిపరులూ అత్యధికంగా ఉంటారు. వాళ్లెవరో స్పష్టంగా తెలుస్తుంది. ఐతే-ప్రతిపక్షాల అభ్యర్థుల సంగతేమిటి? వాళ్ల సౌశీల్యాన్ని ఏ విధంగా నిర్ధారించడం?— అదొక సమస్య. కొలమానం ఏమిటి? కొన్ని ప్రతిపక్షాలు అపద్ధర్మంగా రకరకాల వ్యక్తులకు టికెట్లు యిచ్చారు. అటువంటి అభ్యర్థులను చూస్తూంటే నీరసం. నిన్న [illegible]

ఎగుమతుల సమస్య: పార్టీల వైఖరి

1966-67 కంలో మన దేశపు ఎగుమతులు ఆశాజనకంగా లేదు గత సంవత్సరం మన ఎగుమతుల విలువ రు. 810 కోట్లు వుంటే ఈ సంవత్సరం రు. 750 కోట్లకన్నా వుండదనిఅంచనా వేస్తున్నారు. రూపాయి విలువ తగ్గిన ఫలితంగా మన ఎగుమతులు ప్రోత్సాహకరంగా వుండునని యు, మన కేంద్ర ప్రభుత్వం ఆశించింది. కాని రూపాయి విలువ తగ్గించిన తర్వాత, తత్ఫలితంగా సంభవించే పరిణామాలను ఎదుర్కొనుటకు అవసరమైన చర్యలు ప్రభుత్వం గైకొనలేదు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొద్ది కాలాలు మాత్రమే అధికారంలో వుంటుంది. తర్వాత ఏర్పడే ప్రభుత్వం, పార్లమెంటు ఈ సమస్యను నిశితంగా పరిశీలించి తగు చర్యలు తీసికొనే బాధ్యత ఉంటుంది. ఈ లోగా వివిధ ముఖ్య రాజకీయ పార్టీలు కాటి ఎన్నికల ముసాయిదాలతో ఆర్థిక ప్రణాళికలలో ప్రధానంగా ఎగుమతులను గురించి విశదీకరించిన అంశములను గురించి పరిశీలిద్దాం. వివిధ రాజకీయ పార్టీలు మన దేశపు ఎగుమతి విధానాన్ని గురించి విపులంగా చెప్పలేదు. ఎగుమతులను ప్రోత్సహించాలనే మౌలికమైన విధానాన్ని అంగీకరించినవి తప్ప అందుకవసరమైన చర్య లేమిటో ఏ పార్టీకి తెలిసినట్లుగా లేదు. కాని వివిధ రాజకీయ పార్టీల ఆర్థిక ప్రణాళికలను పరిశీలిసే కొన్ని రాజకీయ పార్టీల ఆర్థిక విధానములు అస్తవ్యస్తంగానూ, అవి అమలు జరిపితే మన దేశపు ఆర్థికవ్యవస్థకు భంగకరంగాను ఉన్నట్లు తెలియుచున్నది.

కాంగ్రెస్ పార్టీ

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఆర్థిక విధానాన్ని గురించి కొత్తగా చెప్పింది ఏమీలేదు. కాల్పిక ప్రణాళిక ముసాయిదాలో వున్న విషయాలనే పునరుపు పెట్టింది పోవలిసిమే తమ పార్టీ ధ్యేయంగా చెబుతున్నది. ఆర్థిక విధానాన్ని గుప్పెట్లో పెట్టుకొనుటకు గాను పబ్లిక్ రంగాన్ని విస్తృతంచేయటం వాణిజ్య బ్యాంకులను జాతీయంచేయటం ప్రధానంగా ఉన్నాయి. పారిశ్రామిక వ్యవసాయోత్పత్తులను పెంచుటకు గట్టి చర్యలు తీసుకుంటామని అంటున్నారు. అయితే ఉత్పాదికశక్తి పరంగాగా పెంచేది చెప్పియుండలేదు. ప్రస్తుత విధానాన్నే కొనసాగించినట్లయితే మన ఆర్థికవ్యవస్థ నుస్థిరంగా వుంటుందని చెప్పుటకు అవకాశము లేదు.

స్వతంత్ర: జనసంఘం

ఆర్థిక సమస్యలను గురించి స్వతంత్ర పార్టీ చెప్పిన విధానాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. బ్యాంకింగ్ మార్కెటుకు పుష్టిని చేకూర్చుటం ప్లానింగు కమిషన్‌కు పన్నులు చెల్లించుటం ప్రాంచి పద్ధతిలో ప్లానింగు విధానాన్ని ప్రవేశపెట్టటం మొదలగునవి; బ్యాంకులను జాతీయం చేయటం వ్యతిరేకిస్తుంది. పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేసి, నైతిక విలువలకు ప్రాధాన్యతనిచ్చి పరిపాలనను సమర్థవంతంగాను, నీతి నిజాయితీగాను నడుపుటకు ప్రయత్నిస్తుంది.

బ్యాంకులను జాతీయం చేయటం అన సంఘంకూడ వ్యతిరేకిస్తుంది. విదేశీ వ్యాపారాన్ని ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలో నుంచాలని అంటుంది. ప్రభుత్వపు ఖర్చునుబాగా తగ్గించాలని చెబుతున్నది. శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టి వ్యవసాయోత్పత్తిని పెంచుటకు ప్రయత్నిస్తుంది. క్రెడిటు సహకార సంఘాలను ప్రోత్సహిస్తుంది. ఆహార రంగంలో కోనల్ పద్ధతిని తీసివేసి, ఆహారానికి నేల్పుటాక్సు తీసివేస్తానని వాగ్దానం చేస్తున్నది. ప్రమతప్రణాళికా విధానాన్ని వ్యతిరేకిస్తున్నది విస్తృతమైన, దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమని అంటున్నది.

పి. యస్. పి: యస్. యస్. పి

పి. యస్. పి. పోగ్రాం ఎగుమతులను ప్రోత్సహించదు. ప్రాథమిక పరిశ్రమలన్నియుజాతీయంచేయాలంటుంది అందులో బ్యాంకింగ్, ఇన్సురెన్సు పరిశ్రమలుకూడ ఉన్నాయి. ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని సోషలైజు చేస్తుంది. విదేశ వ్యాపారం మీద కంట్రోలు విధిస్తుంది పట్టణాలలో వున్న ఆస్తులను పరిమితిలో వుంచుతుంది. కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యతనిస్తుంది. ఆదాయాన్ని తగ్గించుటకు పన్నులువిధిస్తుంది.

అవసరమైనప్పుడు జాతీయం చేయుటకు సిద్ధంగా వుంటుంది యస్. యస్. పి వెలపరిఖర్చు రు 1500లకు మించకుండా అంతలు విధిస్తుంది. వినియోగం తగ్గిస్తుంది. రు 1500లకు మించిన ఆదాయాన్నంతా రాష్ట్రం తీసికొని డిపాజిట్టు చేస్తుంది. అయితే 25సంవత్సరాల తర్వాత అట్టి డిపాజిట్లు వాపసు యివ్వబడును.

కమ్యూనిస్టు పార్టీలు

ఆర్థిక సమస్యలలో అతివాద. మితవాద కమ్యూనిస్టుపార్టీల రెంటికీ పెద్ద భారతమ్యంలేదు. విదేశస్తుల వ్యాపార సంస్థలను జాతీయం చేస్తుంది. మొత్తం పరిశ్రమలను జాతీయంచేస్తుంది. కొత్తగా విదేశాలతో ఒడంబడికలంటూవుండవు. గుత్త వ్యాపారాన్ని సాగనివ్వదు. బ్యాంకులను జాతీయం చేస్తుంది. మొత్తం పన్నుల విధానాన్నే మారుస్తుంది. భూమి శిస్తును రద్దుచేస్తుంది. తీవ్రమైన భూసంస్కరణలను ప్రవేశపెట్టుతుంది. రెండు పార్టీల కార్యక్రమం చాలావు ఒకటిగానే ఉన్నది

తర్వాత ఏమిటి?

ఈమారి ఎన్నికలలో కూడ కాంగ్రెస్ విజయం తథ్యం. అయితే కాంగ్రెస్‌కు పూర్వంవలె పెద్ద మెజారిటి రాకపోవచ్చు. ప్రతిపక్షాలకు బలం కాగా వుండుటకు అవకాశముంటుంది. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే గట్టి ప్రతిపక్షం వుండాలి. అయితే ప్రతిపక్షాలు పాధ్యాయుతంగాను, సమైక్యతా ధోరణిలో ప్రవర్తించాలి. అవసరమైనప్పుడు ప్రభుత్వాన్ని విమర్శించాలి. ఒక్కొక్కప్పుడు సంపూర్ణసహకారాన్ని ప్రభుత్వానికి యివ్వాలి. కాని మనదేశంలోని కొన్ని ప్రతిపక్షాలు పార్లమెంటరి ప్రజాస్వామ్యానికి అలవాటు పడినట్లుగా లేదు. పై ఎన్నికల ముసాయిదాలను పరిశీలిస్తే, ఆర్థిక విషయాలమీద స్వతంత్ర, జనసంఘ పార్టీల కార్యక్రమాలే బాగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే కాంగ్రెస్ మీద ప్రజలు విముఖు లైనారు. ఈసారైనా నైతిక విలువలను పాటించి, న్యాయంగాను, ధర్మంగాను, గాంధేయ మార్గాలను అవలంబించి ప్రజల కష్టసుఖాలను గమనించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని ఆశిద్దాం.

ఎన్. ఎన్. రావు

అదీ కాక-రుజువర్తనుడైనంత మాత్రాన ప్రతి భావంతుడూ. వివిధ సమస్యలను సరిగా అర్థం చేసుకోగల్గే శిక్షణ పొందినవాడూ అనే అర్థం ఎక్కడా లేదు. ఏది చెప్పినా అర్థం చేసుకోలేని మందుడూ కావచ్చు. వాళ్ల వల్ల మరీ ప్రమాదం. వాళ్లను నడిపించే అధినేతలు ప్రతి పార్టీలోనూ ఉన్నారుగదా అనవచ్చును. నిజమేగాని అది కూడా "కీలు బొమ్మల" ప్రజాస్వామ్యం కాదా? ఆ సూత్రాన్ని అనుసరించడం వల్లనే కాంగ్రెస్ పార్టీ చివరకు నేటి స్థితికి వచ్చింది.

దేశంకన్న పార్టీ ఎక్కువ ముఖ్యమనే సిద్ధాంతాన్ని అన్ని పార్టీలూ అనుసరించడం వల్ల నేటి అయోమయం దాపురించింది.

అందువల్లనే మన ప్రజా స్వామ్యం పెడదారి పట్టింది. మొన్నటి భువనేశ్వర్ సంఘటననే తీసుకుందాము. ప్రధానిపై- అందులోనూ మహిళా ప్రధానిపై దుండగీళ్లు రాళ్లు విసరడం ఎవరూ క్షమించరాని సంఘటన.

ప్రజాస్వామ్యం వోట్లద్వారా సంరక్షించబడుతుంది; రాళ్లు విసిరితే గాయపడుతుంది. ఆ సంగతి అందరికీ తెలుసును. ప్రధానికి గాయాలుతగిలితే విచారించని భారతీయుడుంటాడా? ఎవరూ ఉండరు.

ఐనా- చిన్నప్రశ్న. ప్రజాస్వామ్యపు ప్రాథమిక విలువలను రక్షించడానికి యింతవరకూ కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి ఏమిటి? పెద్దలందరూ ప్రజాస్వామ్యవిలువలను భగ్నంచేశారా?- లేక సంరక్షించారా?

నిర్మలమైన అంతఃకరణతో చెప్పగలరా? అగ్రనాయకులు సైతం చెప్పలేరు. ప్రధానికి గాయాలు తగలడం శోచనీయం. ఐతే- ఆ సంఘటనను పురస్కరించుకుని. ప్రజాస్వామ్యం భగ్నమవుతున్నదని గగ్గోలు పెడుతున్న రకరకాల కాంగ్రెస్ నాయకుల ప్రకటనలు చూస్తే ఆశ్చర్యం కలగుతున్నది. వీళ్ల ప్రజాస్వామ్య ప్రియత్వం ఇన్నేళ్లుగా ఎక్కడ దాక్కున్నది? బిజూ పట్నాయక్, ఎస్. కె. పాటిల్. మొదలైనవారి శ్రేణినుండి క్రింది మెట్టుల నాయకుల వరకూ- ఎన్నికలలో అనుసరిస్తున్న విధానాలు నిజంగా ప్రజాస్వామికమైనవా?

వంచనా శిల్పం అంటే అలాగుండాలి.

ప్రతి పక్షాలు సైతం ప్రజలను ఉత్తేజితులను చేయలేకండా ఉన్నాయి. కాంగ్రెస్‌ను గద్దె దించడానికి దొరికిన బంగారు అవకాశ సమయంలో ప్రతిపక్షాల ప్రవర్తనను చూస్తే జాలి వేస్తున్నది.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిజంగా సంరక్షిస్తున్నది ప్రజానీకం. వాళ్లవల్లనే ప్రజా స్వామ్యం నిలబడింది. ఇక ముందు కూడా నిలబడుతుంది. రాజకీయ నాయకులు అనవసరంగా కలత చెందనక్కరలేదు. దేశాన్ని ప్రజలే రక్షిస్తారు. ఇవాళ బీహారులో భయంకరమైన కరువు తాండవిస్తున్నది. ఆ సంగతే రాజకీయ నాయకులకు జ్ఞాపకంలేదు. ఐతే-సామాన్య ప్రజలూ, జయప్రకాశ్ వంటి నాయకులూ బీహారు ప్రజలకు సహాయం చేస్తున్నారు. నిజమైన దేశభక్తులెవరు?

కుటుంబ నియంత్రణ ప్రచారంపై రాష్ట్రాలకు కేంద్రం సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

"పరిమిత కుటుంబ" సిద్ధాంతాన్ని ప్రజలకు విశదీకరించి తెలియచెప్పడానికి, సామూహిక ప్రచారానికి చురుకైన చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరింది. కానుపు, కానుపు మధ్య తగిన ఎడంవుండాలనీ, కుటుంబం పరిమితంగా వుండాలన్న ముఖ్యసిద్ధాంతాలను దంపతులకు తెలియచెప్పాలనీ సామూహిక ప్రచారపాఠనాలు యీ విషయంలో ప్రముఖ పాత్ర వహించగలవనీ, వీటితోడు వ్యక్తికీ వ్యక్తికీ మధ్య సంబంధాలు పెంపొందడం కూడా అవసరమనీ, స్వశాఖాయత్తత లభించాలున్న వారిని కూడ యిందుకు వినియోగించుకోవాలనీ సూచించబడింది. ఈ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడాలంటే, స్థానికస్వాయత్తత్వం వినియోగించుకోవడం అవసరమని కుటుంబ నియంత్రణ వ్యవహారాల కేంద్రమండలి వెలగొల్పిన ప్రత్యేక సంఘం సిఫార్సు చేసింది.

కుటుంబ నియంత్రణ వ్యవహారాలను ప్రజలకుబోధించి, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా పాల్గొనేటట్లు చేయడానికి ప్రచారం నిమిత్తం గౌరవ నాయకులను సమకూర్చడానికి 1958 లో సమూహ పథకాన్ని అమలుపరచారు, అనేక కారణాలవల్ల ఆ పథకం ఆశించిన ఫలితాలను సాధించలేకపోయినందున, కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రచారానికి తోడ్పడే కార్యకర్తలను ఇదువర్గాలుగా విభజించడం జరిగింది. న్యూఢిల్లీ లోని కేంద్ర కుటుంబనియంత్రణ వ్యవహారాల సంస్థలోనూ, కలకత్తాలోని అఖిలభారత పారిశుద్ధ్య, ప్రజారోగ్య వ్యవహారాల సంస్థలోనూ, జాతీయసమాజ విజ్ఞానాభివృద్ధి వ్యవహారాలసంస్థలో నూ, రాష్ట్ర శిక్షణ కేంద్రాలలోనూ వారికి పునశ్చరణ తరగతులు నిర్వహిస్తారు.

టూరిస్టు సంవత్సరం సందర్భంగా ప్రత్యేక తపాల బిళ్ళ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

అంతర్జాతీయ విహారయాత్ర సంవత్సరం సందర్భంగా తంతి తపాలా శాఖవారు మార్చి 19వ తేదిన ప్రత్యేక తపాలా బిళ్ళ విడుదల చేస్తారు. దీని విలువ 15 పైసలు.

ఈమేడు పరిరక్షాల ప్రత్యేకతపాలా బిళ్లలను విడుదల చేయాలని తంతి తపాలాశాఖ ఇదివరకే నిర్ణయించింది వాటికితోడు ఈ తపాలాబిళ్ళను కూడా విడుదలచేయడం జరుగుతుంది.

ప్రఖ్యాత గాయకుడు. యోగి నరసింహామెహతా స్మృత్యర్థం జారీ చేసే తపాలా బిళ్ళను ఫిబ్రవరి నెలలో కాకుండా మేనెలలో విడుదల చేస్తారు.

మలమల మాడుతున్న రైతులపై లంచాలకు అధికారుల ఒత్తిడి
బీహార్ కరువుప్రాంతాలలో దారుణం

పాట్నా, ఫిబ్రవరి 10 (యు.ఎన్.ఐ)

తీవ్రమైన కరువుపరిస్థితివల్ల ఒక ప్రక్కన రైతాంగం దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పటికీ వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు చేసుకోవాలంటే ప్రభుత్వాధికారులకు ముడుపు చెల్లించక తప్పడంలేదు.

విద్యుచ్ఛక్తి కనక్షనులిస్తే లంచం రూపం అధికారులు పీడిస్తున్నారు.

కరువుబాధితుల సహాయం అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించే నిమిత్తం ప్రజాపనుల శాఖాయణ శాఖకాన్న సర్పడిన సంఘం ఒక పత్రికాప్రకటనలో పైవిషయం తెలిపింది.

ముజఫర్‌పూర్ జిల్లాలోని రెండు బ్లాకులపేర్లను కూడా ఆ సంఘం ఈ సందర్భంలో పేర్కొన్నది

ఆ జిల్లాలో మంచి నీటి సరఫరా పరిస్థితి కూడా దారుణంగా ఉన్నదని పాట్నాపురం ప్రాంతంలో మధ్య తరగతి ప్రజలు చౌకధర డిపోలలో కూడా ఏ వస్తువులు కొనుగోలు చేయలేక పోతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి అంతగా దిగజారిందని ఆ సంఘం తన ప్రకటనలో పేర్కొన్నది.

కరువు బాధితులకు భోజన వసతి కల్పించే నిమిత్తం ఆ జిల్లాలో 68 కేంద్రాలను ఏర్పాటుచేసి నిర్వహిస్తున్నారు.

నిజామాబాద్ మునిసిపల్ రిక్రియేషన్ క్లబ్

నిజామాబాద్, ఫిబ్రవరి 10

నిజామాబాద్ మునిసిపల్ రిక్రియేషన్ క్లబ్ కొత్త కార్యవర్గం ఎన్నికలు ఇటీవల జరిగాయి అధ్యక్షుడుగా శ్రీ కె. నర్సారెడ్డి, కార్యదర్శిగా రాధాకిషన్. కోశాధిపతిగా చంద్రదేవ్ వైస్ ప్రెసిడెంట్‌గా అహ్మద్ హుస్సేన్ ఎన్నికైనారు.

ఇండియాకు సహాయపడాలని సంపన్న దేశాలకు అమెరికా అధ్యక్షుని విజ్ఞప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 10 (రాయిటర్)

వచ్చే జులై నెలలో ప్రారంభం కానున్న 1968 ఆర్థిక సంవత్సరంలో విదేశ సహాయానికి కేటాయించాలని కోరిన 7580 లక్షల డాలర్ల మొత్తంలో 91 శాతం మేర భారత పాకిస్తాన్, టర్కీదేశాలకు లభిస్తుందని అమెరికా పార్లమెంటుకు అధ్యక్షుడు జాన్సన్ విన్న వించారు.

విదేశాలకు ఆర్థిక, సైనిక సహాయం క్రింద మొత్తం 810 కోట్ల డాలర్ల మొత్తం కేటాయించాలని జాన్సన్ సూచించారు.

కరువు పరిస్థితి ఏర్పడినప్పటికీ భారత-పాకిస్తాన్, టర్కీదేశాలు ఆర్థికాభివృద్ధి సాధించగల అవకాశం ఉన్నది. ఆదేశాలలో తిరిగి ఉద్రిక్తత నెలకొన్నా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగే సూచన కలిపిస్తున్నదని జాన్సన్ ఆశాభావం ప్రకటించారు.

జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆహారోత్పత్తిని ఇతోధికం చేసుకొనడానికి ఇండియా యత్నిస్తున్నది వ్యవసాయిక రంగాలనుకూడా పటిష్టం చేసుకొనడానికి ఇండియా కృషి చేస్తున్నది. ఎంతోశ్రమతో సమకూర్చుకున్న వనరులను ఇండియా సద్వినియోగ పరచుకోవాలంటే సంపన్న దేశాలన్ని సహాయం అందజేయడం అవసరమని జాన్సన్ విజ్ఞప్తి చేశారు

బెంగాల్ పట్టణంలో అతుల్య ఘోష్‌కు నల్లజండాల ప్రదర్శన

కలకత్తా, ఫిబ్రవరి 10 (యుఎన్ఐ)

వచ్చే మార్చి నెలలో పశ్చిమ బెంగాల్‌లో జరిగే పట్టణంలో అతుల్యఘోష్‌కు వ్యతిరేకంగా కోటమంది నల్ల జెండాల ప్రదర్శన జరిపారు.

ఒక ఎన్నికల సభలో ప్రసంగించి వస్తుండగా అతుల్యఘోష్ వెనుకకు మరలిపో" అని నినాదాలు చేస్తూ విద్యార్థులూ స్థానికులూ ఆయన కారును చుట్టుముట్టారు. అతుల్యఘోష్‌కు వారు నల్ల జెండాలు చూపారు ఎన్నికల సభలో కూడా అల్లరి జరిగింది అతుల్యఘోష్ ప్రసంగంతోటే ఆ సభను విరమించుకోవలసి వచ్చింది.

చైనాపట్ల అమెరికా విధానంలో మార్పు అవసరం: రాబర్ట్ కెన్నడీ సూచన

చికాగో, ఫిబ్రవరి 10 (రాయిటర్, ఎ. పి)

చైనాతో సాయుధ సంఘర్షణ అనివార్యం కాదనే దృష్టితో చైనాపట్ల అనుసరించవలసిన విధానాన్ని అమెరికా ఇప్పుడు కొత్తగా రూపొందించుకోవాలని సెనేట్ సభ్యుడు రాబర్ట్ కెన్నడీ విజ్ఞప్తిచేశారు.

చైనా వ్యవహారాలగురించి చికాగో విశ్వ విద్యాలయంలో జరుగుతున్న మహాసభ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తిచేశారు.

అమెరికా తన నూతన విధానం అమలుకు చైనాలో సంఘర్షణ జరుగుతున్న ఈ సమయాన్నే అవకాశంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఆ దేశంతో ఏర్పాటుచేసుకోవలసిన సంబంధాలకు అనుగుణంగా నూతన వైఖరి ప్రదర్శించడానికి ఇదే మంచి అవకాశం. చైనాను నిర్లక్ష్యంచేయడం చులకనగాచూడడం అమెరికాకే హానికరమవుతుంది. చైనాతోపాటు అమెరికాకూడా ఒకే ప్రపంచంలో ఉన్నదని, పలు విషయాలలో ఇరు దేశాలకు సంబంధం ఉన్నదనే విషయాన్ని గుర్తించడం అవసరం. మనం చానిని గుర్తించి తదను గుణమైన విధానాన్ని అనుసరించినప్పుడు అమెరికాతోటి ఇతర దేశాలతోటి సామరస్యంగా పోవడం అవసరమనే విషయాన్ని చైనా కూడా గుర్తించేట్టు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. చైనా నుండి తీవ్రమైన ప్రమాదం ఉన్నదనే అభిప్రాయంతో అనుసరించే విధానానికి దానికి చాలాభేదంఉంటుందని ఆయనఅన్నారు.

చైనాతో వివాదంకల ఇండియా, జపాన్, ఇండోనీషియాల శ్రేయస్సునూ చర్యలను అర్థంచేసుకుని అమెరికాతన విధానాన్ని రూపొందించుకోవాలి. అసలు చైనాపట్ల అమెరికాకు ఇప్పుడు నిర్దిష్టమైన విధానం లేదు. చైనా శత్రువైఖరిని ప్రదర్శిస్తుందనే ఉద్దేశ్యంతోటి మాతన విధానాన్ని రూపొందించుకోవడం మంచిది. అయితే పెకింగ్‌తో అమెరికా కాని ఇతర దేశాలు కాని సంబంధాలను ఏర్పాటు చేసుకోవడానికి అవరోధంగా పరిణమించే విధానాన్ని అనుసరించకూడదని ఆయన చెప్పారు.

కమ్యూనిస్ట్ చైనాను కొమింటాంగ్ చైనా "విముక్తి" చేస్తుందనుకోవడం "ప్రమాదకరమైన భ్రాంతి"అనేవిధంగా ప్రపంచంలో చైనాను ఏకాకిని చేయడానికి యత్నించడంకూడాతప్పేఅవుతుంది. పరిస్థితులను తీర్చిదిద్దుకోవడమేవరియైన విధానమని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నామ్‌తోపాటు మరికొన్ని దేశాలకు అమెరికా సైనిక సహాయం అందజేయడాన్ని ఆయన పరోక్షంగా విమర్శించారు, వియత్నామ్‌కు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడానికి ఆసేరిట థాయ్‌లాండ్‌కు సైనిక చర్యలను విస్తృతపరచడానికి సంబంధం లేదని రాబర్ట్ కెన్నడీ అన్నారు,

---

హోనోయ్‌కి సోవియట్ సరఫరాల విచ్ఛిత్తికి చైనా యత్నం
"ఇజ్వెస్తియా" పత్రిక విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 10 (ఎ. పి)

చైనామీదుగా ఉత్తరవియత్నామ్‌కుపంపుతున్న సోవియట్ సరఫరాలను విచ్ఛిన్నపరచడానికి మావోసేటుంగ్ శాయశక్తులా యత్నిస్తున్నారని సోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నిన్న వ్రాసింది.

ఉత్తర వియత్నామ్‌కు రష్యా అందజేస్తున్న సహాయంలో చెప్పుకోదగినంత భాగం ఇప్పటికీ చైనామీదుగా హోనోయ్‌కి రైలుమార్గవాణాచేయడం జరుగుతున్నది. ఇజ్వెస్తియా పత్రిక చేసిన ఆరోపణ, దీనికి వర్తిస్తున్నట్టు కనిపిస్తున్నది. సోవియట్ సహాయంలో కొంత భాగం నౌకలద్వారా చేరుతున్నది.

అమెరికన్ సామ్రాజ్యవాదులు దురాక్రమణకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం సాగిస్తున్న వియత్నామ్ ప్రజలకు సహాయం నిరాటంకంగా అందేటట్టు సోవియట్ ప్రజలు ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారని ఆ పత్రిక వ్రాసింది.

సుదీర్ఘమైన చైనా భూభాగం మీదుగా పోవలసిన సోవియట్ సరఫరాలను విచ్ఛిన్న పరచడానికి మావోసేటుపన్. అతని ముఠా శాయశక్తులా యత్నిస్తున్నప్పటికీ ఉత్తర వియత్నామ్‌కు సోవియట్ సహాయం సకాలంలో అందేటట్టు చూడడానికి సోవియట్ యూనియన్ అన్ని జాగ్రతలు తీసుకొంటున్నదని "ఇజ్వెస్తియా" పేర్కొన్నది

ఓనవాణి

విజయవాడకు డ్రైయిన్ సౌకర్యం

ఆర్యా,

హైదరాబాద్ నుండి విజయవాడ వైపునకు వెళ్ళడానికి ఉదయం ఒకటి. సాయంత్రం మరొకటి రెండు పాసింజరు రైలెయిను ఉన్నాయి.

మాజీ మహారాజులకు భరణాలురద్దుచేయాలని అతుణ అసఫలీ సూచన

జైపూర్, ఫిబ్రవరి 10 (యుఎన్ఐ)

మాజీ మహారాజులకు ఎన్నికలలో పోటీ చేసే అర్హత లేకుండా శాసించాలని శ్రీమతి అరుణా అసఫలీ అన్నారు.

మాజీ సంస్థానాధీశులను మహారాజులను నిశితంగా విమర్శిస్తూ వారికి భరణాలను కూడా రద్దు చేయాలని ఆమె అన్నారు.

వారి ఆక్రమణలో ఉన్న భూమినీ స్థలాలనూ కూడా వశపరచుకొని కొంత మొత్తం పెన్షన్‌గా ఇవ్వాలి. లేదా విద్యావంతులైన వారికి ఉద్యోగాలు ఇవ్వవచ్చని మితవాద కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల సభలో ప్రసంగిస్తు ఆమె అన్నారు.

వార్తా పత్రికలపై పెద్దపెద్ద పెట్టుబడిదారులు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఆమె విమర్శించారు.

కాంగ్రెస్ ఊరేగింపులో ప్రేలుళ్ళ సంఘటన: ఒకరి అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 10 యుఎన్ఐ

లెరిల్లోయావద్ద కాంగ్రెస్ ఊరేగింపు చెస్తున్న సందర్భంలో ప్రేలుళ్లు జరిగిన సంఘటనను పురస్కరించుకొని ఒకన్ని అరెస్టు చేసారు.

ఒక బాటు ఫిస్టల్ మ, బిదు తుటాలనూ పోలీసులు వశపరచుకున్నారు.

లింకన్-గాంధీ తపాల బిళ్ళల ప్రదర్శనం సందర్భాన ప్రత్యేకముద్ర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

లింకన్-గాంధి తపాలా బిళ్లల మొదటి ప్రదర్శనం సందర్భంగా తపాలా ముద్రలు వెయటానికి హైదరాబాదు ప్రధాన తపాలా కార్యాలయంలో జి.పి.ఒ. ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీ వరకు ప్రత్యేక తపాలా ముద్రను ఉపయోగిస్తారు.

లింకన్-గాంధి తపాలా బిళ్ళల మొదటి ప్రదర్శనం" అని హిందీలో మరాఠీలో కూడా వ్రాయబడి ఉంటుంది.

చర్చలద్వారా వియత్నామ్ సమస్య పరిష్కారానికి మరోసారి జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్ ఫిబ్రవరి 10 (రాయిటర్)

సైనికచర్యల ద్వారా కాక చర్చల ద్వారా శాంతి మార్గంలో వియత్నామ్ సమస్యను పరిష్కరించుకోవడం అవసరమని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ మరోసారి నొక్కి వక్కాణించారు.

అమెరికా పర్యటనకై వచ్చిన మొరాక్కో రాజుకు వైట్ హౌస్ వద్ద స్వాగతం చెప్తూ ఆయన పై విధంగా అన్నారు.

జాన్సన్ తన ప్రసంగంలో వియత్నామ్ సమస్యను పేరుపెట్టి ఏ విధమైన సూచన చేయనప్పటికీ అక్కడ తమకు, వియత్నామ్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొనే ఆయన పై విధంగా అన్నారనడం నిస్సందేహమని పరిశీలకులు భావిస్తున్నారు.

వివిధ దేశాల మధ్య శాంతి సామరస్యాల సాధనే నేటి ప్రధాన సమస్య అని ఆయన అన్నారు.

ఎంత మూల్యమైనా చెల్లించి కొనుగోలు చేసుకొనే పద్ధతిలో శాంతి వెలకొనాలని నేను చెప్పడం లేదు. ఒక దేశం మరొక దేశంపై పెత్తనం చెలాయిస్తున్నదానిని అంగీకరించి అక్కడ శాంతియుత పరిస్థితి నెలకొనేటట్టు చూడాలని కూడా నేను కోరడం లేదు. సాయుధ చర్యల ద్వారా కాక చర్చల ద్వారా శాంతి మార్గంలో సమస్యను పరిష్కరించుకోగలమని ప్రత్యర్థి దేశాలు గుర్తించిన సందర్భంలో శాంతి సాధనకు యత్నించాలని కోరుతున్నాను శత్రుత్వాన్ని విడనాడి తమ దేశ ప్రజలకే కాక యావత్ ప్రపంచానికి శ్రేయోదాయకమైన రీతిలో కలిసికట్టుగా పని చేయగలిగిన సందర్భంలోనే శాంతి సాధనకు యత్నించాలని సూచిస్తున్నాను" అని జాన్సన్ తమ వైఖరిని వివరించారు.

'ఉత్తర వియత్నామ్‌కు విజయం తథ్యం' ప్రధాని ఫామ్‌వాన్‌డాంగ్ ప్రగాఢ విశ్వాసం

హోచిమిన్ సిటీ, ఫిబ్రవరి 10 (ఎ.ఎఫ్.పి)

అమెరికా దురాక్రమణ దారులపై ఉత్తర వియత్నామ్‌కు విజయం తథ్యమని ఉత్తరవియత్నామ్ ప్రధానిఫామ్ వాన్ డాంగ్ ప్రకటించారు.

కొద్దుల సంవత్సరాది సందర్భంలో ఇచ్చిన సందేశంలో ఆయన పై విధంగా ప్రకటించారు.

"ఎట్టి పరిస్థితులలోనూ మేము విజయం సాధించితీరుతాము. మా విజయంతో ధర్మం నెగ్గడం ఖాయం" అని ఆయన పేర్కొన్నారు.

"ఈ నవ వసంతం సామాజిక విప్లవోద్యమ తీవ్రతకు వాంది. శీతల పోరాటాలతోపాటు అపూర్వవిజయాలకు ఈ వసంతం చిహ్నమవుతుంది.

"యావత్ప్రపంచం దృష్టి నిగిడ్చిన ఈమహాత్తర పోరాటాన్ని వియత్నామ్ ప్రజలైన మేము నిర్వహిస్తున్నాము. మంచి-చెడుల మధ్య జరుగుతున్న మహాత్తర పోరాటమిది. ఎన్ని అడ్డంకులైనా అధిగమించి చరిత్ర ముందుకే సాగిపోతున్నది. మేము విజయం సాధించడం తథ్యం. మాతోపాటు ధర్మం నెగ్గడం కూడా ఖాయమే" అని ఆయన పేర్కొన్నారు.

అమెరికా దురాక్రమణదారులు తమ యుద్ధవిరమణ చర్యలో భాగంగా పోరాటాన్ని మరింత ఉధృతపరచనున్నారని కూడా సిద్ధపడే వున్నామని వారిని పేర్కొన్నారు.

ఇటలీలో భారత రాయబారిగా బహాదుర్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఐ. జె. బహాదుర్ సింగ్‌ను ఇటలీలో భారత రాయబారిగా నియమించారు. పాటియాలా మహారాజు స్థానే ఈ నియామకం జరిగింది.

శ్రీ బహాదుర్ సింగ్ తన కూటనీతిక బాధ్యతలను త్వరలో స్వీకరిస్తారు.

వచ్చే యేడాది కొత్త పెట్టుబడులు తగ్గనున్నవి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (పిటిఐ)

ముందు వెనుకలు ఆలోచించిన తర్వాత మాత్రమే కొత్త పెట్టుబడులు పెట్టే పద్ధతి 1967-68 సంవత్సరం ఆర్థిక విధానంలో ప్రధానాంశంగా ఉండవచ్చునని వ్యక్తమౌతున్నది. వ్యవసాయ రంగంలో అద్భుతమైన అభివృద్ధి గనుక లేకపోతే, వచ్చే ఆర్థిక సంవత్సరం చాలా క్లిష్టమైనదిగా ఉంటుందని అభిజ్ఞ వర్గాల వారు భావిస్తున్నారు.

వరుసగా రెండేళ్ళు అవాంఛనీయ పరిస్థితులకు తోడు ద్రవ్యోల్బణం ఒత్తిడిల పెరుగుదల ఎగుమతులు పూర్తిగా స్తంభించి పోవడం, ఉక్కు, యంత్ర పరికరాలు, ఇంజినీరింగ్ వస్తువులవంటి, పెట్టుబడిలో భాగమైన వస్తువులకు గిరాకీ తగ్గిపోవడం ఫలితంగా ఆర్థిక రంగంలో కొత్త ఒత్తిడులు తలెత్తాయి. రూపాయి విలువను తగ్గించినప్పుడు ఈ పరిణామాలను ఊహించలేక పోయారు

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా ఉత్పన్నమైన పోకడలను నిరోధించి ఆర్థిక రంగంలో మందకొడి ధోరణులను తొలగించడానికి కృషియారూపంలో అనుసరించే ప్రధాన కార్యక్రమం ఏమిటో, వచ్చే మే నెల మధ్యకాలంలో కొత్త పార్లమెంటులో బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించినప్పుడు కాని తెలియదు ఈలోగా కొత్త పన్నుల ప్రతిపాదనలు లేకుండా శాస్త్రీజీ బడ్జెట్‌ను ప్రస్తుత లోక్ సభకు మార్చి 14వ సమర్పించనున్నారు.

క్యూబా విమానం అంతరిక్షంలో పేల్చివేత 10 మంది మరణం

మెక్సికో, ఫిబ్రవరి 10 (ఎ.ఎఫ్.పి.)

పది మంది వైమానికులతో కూడిన క్యూబా విమానం అంతరిక్షంలో పేల్చివేయబడి, అక్కడ విమానాశ్రయానికి సమీపంగా కూలిన ప్రమాదంలో విమానంలోని పది మంది మరణించారు. ఈ ప్రమాదం నిన్న సంభవించినది.

సోవియట్ యూనియన్‌లో తయారైన "అంటోనోవ్-12" తరగతికి చెందిన ఈ విమానం పరుకులమరబాణాలేమిండగా ఈ ప్రమాదం సంభవించినది ప్రమాదకారణాలు ఏమిటో తెలియలేదు

ప్రచారంలో అక్రమ పద్ధతులు అనుసరిస్తున్నట్టు పాటిల్ పై జార్జి ఫెర్నాండెజ్ ఆరోపణ

బొంబాయి, ఫిబ్రవరి 10 (యుఎన్ఐ)

దక్షిణబొంబాయి లోక్ సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, కాంగ్రెస్ సంస్థ, ఎన్నికల ప్రచారంలో అక్రమ పద్ధతులను అవలంబిస్తున్నారని అదే నియోజకవర్గంలో ఎస్.ఎస్.పి అభ్యర్థి అయిన శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఆరోపించారు.

శ్రీ ఫెర్నాండెజ్ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెసువాదులు తన ఎన్నికల సభలపై రాళ్ళు రువ్వడమూ తన వలంటీర్లపై దౌర్జన్యం జరపడమూ గత పదిరోజులలో బాగా పెరిగినదని చెప్పారు. ఇట్టి సంఘటనలను ఆయన స్పష్టంగా పేర్కొన్నారు ఈ విషయాలను తెలియజేస్తూ శ్రీ పాటిల్‌కు ఇదివరకే లేఖ వ్రాసినట్టు చెప్పారు.

కాంగ్రెస్ వారు తన ఎన్నికల పోస్టర్లను చెడిపివేశారని చెబుతూ, తక్షణం తోక్కడ చేయవలసినదిగా కోరుతూ ఎలక్షన్ కమిషనరుకు తమ టెలిగ్రామ్ పంపానని శ్రీ ఫెర్నాండెజ్ తెలియచేశారు.

ఎన్నికల ప్రచారంలో నైతిక నియమావళిని ఉల్లంఘించడం నివారించడానికై ఉభయులూ కలిసి ఉమ్మడి ప్రచారం సాగిద్దామని శ్రీ పాటిల్‌కు ఎస్.ఎస్.పి అభ్యర్థి ఒక ప్రతిపాదన చేశారు. తన నియోజకవర్గంలో యావన్మంది అభ్యర్థులప్రచారాన్ని బొంబాయి సర్వోదయ మండలి పర్యవేక్షణకు వదలి వేయాలనికూడా ఆయన మరోసూచన చేశారు.

సుమారు 70 మంది రౌడీలను జైలు నుండి విడుదల చేయడం జరిగినదని, కాంగ్రెస్‌కు వోటుచేసేటట్టు ప్రజలను భయపెట్టడానికై వారందరూ కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొంటున్నారని ఎస్.ఎస్.పి అభ్యర్థి వివరించారు.

కుట్రపన్ని, కొన్ని అవాంఛనీయ సంఘటనలను సృష్టించడం ద్వారా, బొంబాయిలో ఎన్నికలు వాయిదావేయటం చేయడానికి ఎత్తుగడలు సాగుతున్నట్లు కూడా తనకు సమాచారం అందినదనీ రైలు ప్రమాదం లేదా అలాంటి ఏదో ఒక సంఘటనలో తను గురిఅయ్యే విధంగా చేయడానికి యత్నిస్తున్నారనీ, ఈ సందర్భంలో తగిన పాఠాధారాలు కూడా తన వద్ద ఉన్నాయని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

యు. పి. లో 45 శాతం మేర ధాన్యాల ధరలు పెరుగుదల

లక్నో, ఫిబ్రవరి 10 (యుఎన్ఐ)

ఉత్తర ప్రదేశ్ లోని ముఖ్యమైనపట్టణాలలో ఆహార ధాన్యాల ధరలు గత సంవత్సరం మీద 40 నుండి 45 శాతం వరకూ పెరగాయని అధికార వర్గాల వారు తెలిపారు.

గత సంవత్సరంలో గోధుమ ధర క్వింటాల్‌కు 79 రూపాయల నుండి 80 రూపాయలవరకు ఉండగా ఇప్పుడు 132రూపాయల నుండి 150రూపాయల వరకు ఉన్నది

గత సంవత్సరంలో ఇదే వేళలో బియ్యం ధర క్వింటాల్‌కు 111 రూపాయల నుండి 125 రూపాయల వరకు ఉండగా, ఇప్పుడు 128 రూపాయల నుండి 152 రూపాయల వరకూఉన్నది.

గత సంవత్సరంలో మొక్కజొన్న ఖరీదు క్వింటాల్ 65 రూపాయలు ఉండగా ఇప్పుడు వందరూపాయలనుండి 110 రూపాయల వరకూ ఉన్నది.

జొన్నల ధర గత సంవత్సరం 58 రూపాయలు ఉండగా ఇప్పుడు 112 రూపాయలు ఉన్నది.

అనుమతిలేకుండా లౌడ్‌స్పీకర్ వాడిన ఇద్దరి అరెస్టు

చండీగఢ్, ఫిబ్రవరి 10 యుఎన్ఐ

అధికారులనుండి అనుమతి పొందకుండా ఎన్నికల ప్రచారంలో లౌడ్‌స్పీకర్‌ను ఉపయోగించినందుకు గుర్బక్ సింగ్ అనే అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తను అరెస్టు చేసారు

ఆయన ఒకటాట్రీకి లౌడ్‌స్పీకర్ పెట్టి ప్రచారం చేస్తున్నారు. ఆటోట్రీడ్రయివరునుకూడా అరెస్టు చేసారు.

బస్సుచక్రం వూడగా స్కూలుపిల్లలకు గాయాలు

ఆర్మూర్, ఫిబ్రవరి 10

ఆర్మూరు తాలూకాలోని వేల్పూరు గ్రామంలో ఒక ప్రైవేటు బస్సుచక్రం వూడిపడగా సమీపంలోఉన్న పలువురు బడిపిల్లలు గాయపడ్డారు.



దగ్గు, రొంప, గొంతుగరపు
పెప్స్
పెప్స్ తీసుకో, పెప్స్ వల్లే నివారణ!

ఆకాశవాణి

ఆదివారం 12-2-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ(740 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమవివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి నిలయవిద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 మంగళంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంగీతామృతం 9-00 వాతావరణ సూచన ప్రసార వర్గం 10-00మరాఠీశ్రోతలకు 10-30 కన్నడ శ్రోతలకు 11-00 ప్రసార సమాప్తి.

12-30 బిస్మిల్లాఖాన్ 1-00రంగవల్లి 1-30ఆంగ్లములో వార్తలు1-40 చిత్రపథం 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, లలిత సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు2-20 బాలవినోదం 3-00 నాటిక(విజయవాడ నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడవలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ)(హైదరాబాద్ కడపలుమాత్రమే) 6-25 ముఖ్యప్రకటనలు విరామసంగీతం 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష(విజయవాడనుండి రిలే)7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి రిలే) 7-45 భారతీయ సంస్కృతిలో ఆంధ్రులపాత్ర7-55 విరామ సంగీతం 8-10 విరామసంగీతం 8-15 తమాషాపుపాట వి. వసంత 8-20 నగరవాణి నగరంలో ఈవారం 8-30 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రసంగం (ఉర్దూ) 9-40శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9-45 నాటిక (ఉర్దూ) 10-15 ప్రభాతాలే 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలోవార్తలు 10-40 వాతావరణ సూచన, అనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోహెర్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు శనివారములు మాత్రము

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

మ॥ 12-30 జయాసారంగపాడి 1-00 హైదరాబాద్ ఎవలె 2-10 గానమధు 2-20 హైదరాబాద్ ఎవలె 4-00 ప్రసారసమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్జ్)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-20 విరామ సంగీతం 9-15 జయాసారంగపాడి 10-30 హైదరాబాద్ ఎ వలె 10-40 వాతావరణ సూచన, అనగణమన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం,ప్రసారవిశేషాలు6-10భక్తిరంజని త్యాగరాజ కీర్తనలు6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 జపారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి హైదరాబాద్ నుండి రిలే 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలోవార్తలు 8-30 బొమ్మరిల్లు 9-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 అల్లం గోపేశ్వరరావు గోటువాయిద్యం 1-00 రంగవల్లి (హైదరాబాదునుండిరిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 3-00 కళ్యాణుల్కం నాటిక 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలితసంగీతం,పిల్లలకనంగా-00ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం 6-30 పంటసీమలు, 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 నరవినోదిని 7-45 మనసాంస్కృతి ప్రవంతి ప్రసంగం 7-50 చిత్రతరంగిణి - ఫిల్మ్‌సంగీతం 8-15 హిందీలో కార్యక్రమము 8-30 అలంగోపేశ్వరరావు గోటువాద్యం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-45 సంగీత కచేరి (హైదరాబాద్ నుండి రిలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 అనగణమన ప్రసారసమాప్తి.


కొత్త ఫ్రేరా టివియస్ రిట్రేడా?
ఏమో యజమానికే తెలియాలి
ఎవరంటి శిక్షణగల కారు యజమానులు టైర్లను రిట్రెడ్ చేయించుకొని వాటివల్ల పూర్తి ప్రయోజనం పొందగోరరు. అయితే, రిట్రెడ్ అని స్పష్టంగా కనిపించే టైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిట్రెడ్ టైర్లు కొత్తవిలాగే కనిపిస్తాయి; అవి రిట్రెడ్‌లని మీకు మాత్రమే తెలుసు.
టివియస్ ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లోకల్లా పెద్దది.
TVS సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)

గెలుపు దీనిదే!


పోస్టర్లమీద పోస్టర్లు అంటిస్తూ బొంబాయిలో తీవ్రంగా ప్రచారం

బొంబాయి ఫిబ్రవరి 10 (పి. టి. ఐ)

బొంబాయిలో ఎన్నికల ప్రచారంలో తన అత్యంతప్రియమైన పార్టీలు జరుపుతున్న "పోస్టర్ల పోరాటాల" సమూహాను ఎస్. కె. పాటిల్ వాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న పత్రికా విలేకరులకు అందజేశారు. ఈయన దక్షిణ బొంబాయి లోక్ సభ స్థానానికి రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ తో పోటీచేస్తున్నారు.

శ్రీ ఫెర్నాండెజ్ ప్రకటించిన ఒక పోస్టర్ లో ఇలా వ్రాసివున్నది. "మీరు ఎస్. కె. పాటిల్ ను ఓడించితిరా లోక్ సభకు జార్జి ఫెర్నాండెజ్ కే ఓటు వేయాలి" ఈ పోస్టర్ పై తమ నినాదాలను అచ్చువేసి కరపత్రాలు చిన్న కాగితాలకు అతికించి దాని అసలు స్వరూపాన్ని మార్చివేశారు. దాంతో అది ఈ విధంగా మారిపోయింది " కాంగ్రెసీయ అర్థిక, పులోగతికై మీరు ఎస్. కె. పాటిల్ కే ఎన్నుకోవాలి— కాంగ్రెస్ కే ఓటు వేయండి.

శ్రీ ఫెర్నాండెజ్ పక్షాన ప్రకటించిన మరొక పోస్టర్ లో ఇలా ఉంది "ఇప్పుడు ఎస్. కె. పాటిల్ ను ప్రజలే వ్యతిరేకిస్తున్నారు" దీనిపై ఇంకొక కాగితం అతికించడంతో అది "ఎస్. కె. పాటిల్ నే ప్రజలు అభిమానిస్తున్నారు" అని మారింది.

ఎలక్షన్ కమిషన్ కు ఒక లేఖ వ్రాస్తూ, "అది చాలా అనీతికరమైనది. అసత్యమైనది శ్రీ ఎస్. కె. పాటిల్, ఆయన కుమారులు అనబడుతున్న ఎత్తుగడలను చేసు తీవ్రంగా నిరసిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ లేఖ నకలును ఆయన పత్రికా విలేకరులకు అందజేశారు.

బొంబాయికి పశ్చిమ దిశగావున్న పశ్చిమ ప్రాంతాలలో అర్థరాత్రి వ్యవస్థాత్ర పార్టీ అభ్యర్థులు అతిమాతన వద్దతిలో ఎన్నికల ప్రచారం జరుపుతూంటున్నారు. పశ్చిమ ప్రాంతాలలో కాంగ్రెస్ కులురికే ఒక రైలును నిరు "కజన్ స్పెషల్" గా మార్చారు దీనిని పూలతోనూ, పతాకతోరణాలతోనూ అలంకరించి ఉత్తర దిశలోని బోరివిలినుండి దక్షిణంలోని చిత్రకిస్టేషన్ చర్చ్‌గేట్ వరకు ఒక గమ్యం యాత్రచేస్తున్నారు.

పశ్చిమ పరిసర ప్రాంతం లోక్ సభకు స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ మధు మెహతా, బోరివిలి అసెంబ్లీ స్థానం అభ్యర్థి శ్రీ మనుభాయి డవే బోరివిలి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కాంతి దేశాయి ప్రచారం చేస్తున్నారు. ఈ బృందాలు కళ్ళకు కట్టినట్లు ఆ రైలులోని సందడిని ప్రదర్శనలకు కారణమయిన కళాకారులు పాడుతూ

వాణిజ్యభూమి

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో నేషనల్ రేయాన్స్, సెంచరీ మిల్స్ షేర్లధర పెరుగుదల

బొంబాయి ఫిబ్రవరి 10

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం నేడు ఇండస్ట్రియల్స్‌వాటాలలో నిదానంగా జరిగింది. సెంచరీ మిల్స్‌వాటాలధర పెరుగుదలతో కొత్త స్థాయిని స్థాపించి ముగింపు వేళకు తన పెరుగుదల కొంత కోల్పోయింది. నేషనల్ రేయాన్స్ వాటాల ధర కూడా పెరిగింది. ప్రారంభదశలో స్వల్పంగా హెచ్చు స్థాయిలో ఉన్న సెంచరీ తన్వీటీ షేర్ల ధరలు ఆ పైన స్వల్పంగా తగ్గినా చివరకు పెరుగుదలతోనే ముగిసింది. మొత్తంమీద బాగానే జరిగిన వ్యాపారంలో ముగింపు ధరలు మిశ్రమ ధోరణిలో ఉన్నాయి.

స్టీల్స్‌లో టాటా అర్డినరీ వాటాల ధర 154-75 కి తగ్గగా ఇండియన్ బర్న్స్ వాటాలధర 81-15 వద్ద మెరుగుగా ఉంది.

టెక్స్‌టయిల్స్‌లో సెంచరీ మిల్స్ వాటాలధర 671-50 వరకు పెరిగి చివరకు 7-00 పెరుగుదలతో 668-00 వద్ద ముగియగా స్టాండర్డ్ మిల్స్ 488-00 వద్ద స్వదేశీ 163-50 వద్ద మెరుగుగా ఉన్నాయి. కోహినూర్ మిల్స్ వాటాలధర 215-00 కి స్వల్పంగా పెరిగింది.

మిశ్రమ జాబితాలో నేషనల్ రేయాన్స్ వాటాలధర 519-50 కి పెరిగింది. ఈ సంవత్సరం ఈ ధరకు నేరు కోవడం ఇదే మొదటిసారి. ప్రీమియర్ ఆటో 92-50 కి పెరగగా టాటాలోకో 248-50 వద్ద, ఇండియన్ డైస్టఫ్ వాటాలధర 241-00 వద్ద మెరుగుగా ఉన్నాయి. వోల్టాస్ 212-00 వద్ద, అపోసియేటెడ్ సిమెంట్స్ 137-50 వద్ద మార్పు లేకుండా ముగిసాయి. సిండియా స్టీమ్ వాటాలధర 13-96 వద్ద జేలాపూర్ మిల్స్ 97-00వద్ద తగ్గు స్థాయిలో ముగిసాయి.

నగదుజాబితాలో బరోడా రేయాన్స్ వాటాలధర 87-50వద్ద మెరుగుగా ఉండగా సింథెటిక్స్ 114-00కి తగ్గాయి.

షేర్లధరల పోకడ;-

స్టీల్స్:- టాటా అర్డినరీ 155-00 155-25, 154-50, 158-75 155-00 (0-25 తగ్గుదల). ఇండియన్ బర్న్స్ 81-15, 81-20, 81-10, 81-15, 81-10 (0-05 పెరుగుదల).

స్టీల్స్: సెంచరియల్ 668-00, 671-50, 665-00, 668-00, 661-00 (7-00 పెరుగుదల). బొంబాయి డైయింగ్స్ 49-40, 49-40 49-20, 49-20, 49-20, 49-20, (0-10తగ్గుదల) కోహినూర్ 212-50, 217-00, 212-50 215-00, 212-00 (3-00 పెరుగుదల). స్టాండర్డ్ 441-00, 441-00, 438-00, 438-00, 437-00, 1-00 పెరుగుదల). స్వదేశీ 168-00, 163-50, 162-00, 168-50, 168-00 (0-50 పెరుగుదల).

మిశ్రమ జాబితా: అపోసియేటెడ్ కంపెనీ 137-75, 138-00, 137-25 137-50, 137-50. జేలాపూర్ మిల్స్ 99-00, 99-00, 97-00, 97-00, 98-50 (1-50తగ్గుదల) బొంబాయి బర్మాపాతది 44-50, 45-00 44-50, 44-75, 44-50. (0-25 పెరుగుదల), నేషనల్ రేయాన్స్ 518-00, 519-50, 512-50, 519-50, 512-00, (7-50 పెరుగుదల) హిందుస్తాన్ మోటార్స్ 17-96, 18-00, 17-84, 17-84, 17-92. (0-08 తగ్గుదల), ప్రీమియర్ ఆటో 90-50, 92-50, 90-50, 92-50 90-50. (2-00 పెరుగుదల), ప్రీమియర్ కాన్‌స్ట్రక్షన్ 251-00 252-00 250-50, 252-00, 251-00, (1-00 పెరుగుదల), సిండియా స్టీమ్ 13-96 13-96, 13-92, 14-96, 14-00 (0-04 తగ్గుదల). టాటా కెమికల్ 18-68, 19-12, 18-76, 19-04 19-68 (0-36 పెరుగుదల) టాటాలో కోమోటివ్స్ 244-00, 245-00, 241-75, 243-50, 242-50, (1-00 పెరుగుదల). వోల్టాస్ 213-00, 218-50, 212-00, 212-00, 212-09.

నూనెగింజల ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 10

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వేరుసెనగమాత్ర ధర మెరుగుపడటం, రెడీధరల మార్కెట్‌లో డిమాండ్ ఆశాజనకంగా ఉండటం వ్యాపారంలో పెరుగుదలధోరణికి తోడ్పడుతున్నాయి. అముదాలధర స్వల్పంగా పెరుగుదల చూపింది. మొత్తంమీద అముదాలలో 4 వేల బ్యాండీల వ్యాపారం జరిగింది.

అముదాలు ఫిబ్రవరి, మార్చి ధర పెరుగుదల 4 పాయింట్లు, ఏప్రిల్ ధర 3 పాయింట్లు పెరిగింది. వేరుసెనగ మార్చి 44-50, వేరుసెనగ రేపు 45-75.

మద్రాస్ స్టాక్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 10

మద్రాస్ స్టాక్ మార్కెట్‌లో నేడు ప్లాంటింగ్స్ జాబితాలోని కంపెనీల వాటాలలో మరుకుగా సాగింది. ప్లాంటింగ్స్‌లో కన్సాలిడేటెడ్ కాఫీ వాటాల ధరలో మార్పులేకుండా వ్యాపారం జరిగింది. పెరియకరమలై వాటాలధర 6 పైసలు పెరిగింది. బ్రూక్‌బాండ్ వాటాల ధర ఒక్క పైసా తగ్గింది.

టుక్‌స్టయిల్స్‌లో వ్యాపారం నిర్లక్ష్యం చేయబడింది.

రేయాన్స్‌లో సౌత్ ఇండియా విస్కోజ్ వాటాలధర 75 పైసలు పెరిగింది.

మిశ్రమ జాబితాలో ఇండియా సిమెంట్స్ వాటాలధర 5 పైసలు పెరిగింది.

ముగింపుధరలు (ఫిబ్రవరి 10)

వాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 6-25; బూమాంచెన్స్ 2-02; కొచ్చిన్ మలబార్స్ 7-00; కన్సాలిడేటెడ్ కాఫీ 24-50; బ్రాక్టర్ లానీవ్యాలీ 3-27; పెరియకరమలై 3-58; లక్ష్మి 99-60; మదురా 16-50; సౌత్ ఇండియా విస్కోజ్ 130-50; తిరువాన్కూర్ రేయాన్స్ 14-50; అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 15-75; ఆర్కోట్ లీవ్వాండ్స్ 6-36; బాల్మియాసిమెంట్ 14-25; ఇండియా సిమెంట్ 5-58; మెట్టూర్ కెమికల్స్ 9-10.

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 93-50; (1986) 92-25; 4 1/4 శాతం (1970) మద్రాసు 95-00 4 1/2 శాతం (1972) మద్రాసు 92-00 4 1/2 శాతం (1974) మద్రాసు 90-50

బ్యాంకులు: ఇండియన్ బ్యాంక్ 153-00; పంజాబ్ నేషనల్ బ్యాంకు 21-37. ఇండియన్ ఓవర్‌సీస్ 142-00.

మగర్స్: ఆంధ్రా 12-40; కె.సి.పి. 12-50; కాసెల్ 84-50; ఇ. ఐ. డి. 17-00; మైసూర్ 9-90.

రబ్బర్స్: కైలాస్ 5-15; మలంకరా 27-75; రాజగిరి 35-15 వైకుండం 36-44.

టీ: దేవపోలా 26-00; హైలాండ్ 8 యా 10-40; హైలాండ్ 18-25; వాన్‌మఖ్ 25-50; పార్క్ సైడ్ 32-75; పీర్ మేడ్ 26-75; యునైటెడ్ నీలగిరి 20-10.

కాఫీ:- కాఫీ వ్యాండ్స్ 17-50, రాజేంద్ర 18-25.

టెక్‌స్టయిల్స్:- బెంగుళూర్ వుల్వెన్స్ 128-50; బకింగ్ హామ్స్ 115-00; కోయంబతూర్ కాటన్ 115-00. కోయంబతూర్ వయోనీర్ 155-00, ధనలక్ష్మి 130-0, మెట్టూర్ 161-00 రాజలక్ష్మి 59-00; వాసంత్ 148-00, వెంకటేశ్వ 127-76.

సిమెంట్స్:- ఒరిస్సా 11-60.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-15; తిరువాన్కూరు కెమికల్స్ 21-25.

టూవ్వీలర్స్:- స్టాండర్డ్ మోటార్ 9-62, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 165-25

మిశ్రమ జాబితా:- బిన్నీ 180-82, కార్బొరండమ్ 178-00, మద్రాసు రబ్బర్ 12-00, ప్యారీ కన్వెక్షనరీ 2-46 ట్రాక్టర్ ఇండియా 125-00. టెక్‌స్టూల్స్ 82-50; యునైటెడ్ బ్రెవరీస్ 22-50. వెస్టరన్ ఇండియా ప్లైయుడ్స్ 125-00.

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 10-2-1967

వెండిరెడి	870-00
లవంగాలు	290-00
మిరియాలు	193-00
పాదరసము	7400-00
పుదీన	116-00
కర్పూరం	26-50

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	105-50
నిజాం	107-50
కోరమాండల్ రెడి	112-00
వేరుసెనగ మాత్ర	45-30
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడి	92-50
అవిసెమాత్ర రెడి	44-50
అముదాలు (మద్రాసు	74-00
అముదాలు పెద్దవి	72-00
అముదం (మొదటిది)	38-00
అముదం (రెండవది)	34-50
కొబ్బరిమాత్ర రెడి	46-50

హోంగార్డుల రిక్రూట్‌మెంటు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

సికింద్రాబాదు ప్రాంతానికిమాత్రమే సంబంధించిన హోంగార్డుల రిక్రూట్‌మెంటు 1967 ఫిబ్రవరి 13వ తేదీన ఉ. 7-30 గంటలకు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతుంది. హోంగార్డ్స్ వంస్థలో చేరదలచిన 20-45వయస్సుల మధ్యవయస్సుగల అభ్యర్థులు, దేహదార్ఢ్యంగల వ్యక్తులు తమ తమ తప్పక యిందులో పాల్గొనవలసి వస్తుంది.

గుంటూరు జిల్లాలో వివిధ పార్టీల ఎన్నికల ప్రచారం

(1 వ పేజీ తరువాయి)

లోక్‌సభకు నెగ్గిస్తున్నందుకు కృతజ్ఞతా పూర్వకంగా అసెంబ్లీకి పోటీ చేస్తున్న కొందరు కాంగ్రెస్ అభ్యర్థులను బలి ఇచ్చి, ఇతర పార్టీల వారిని గెలిపించడానికి ఆయన లోపాయికారీగా ఒప్పుకోవడం. ఆయన మీద ఇలాంటి ఆరోపణలు రావడం కొత్తేమీ కాదు. ఇవన్నీ నిజమైనా కాకపోయినా ఒకటి మట్టుకు చెప్పనచ్చు. రఘురామయ్యగారు పెద్ద మెజారిటీతోనే గెలుస్తారు

"కొందరు ఓడవచ్చు"

రఘురామయ్యగారు అనారోగ్యం వల్ల ఎక్కడికీ కదలడంలేదని విని వెళ్లి చూసాను ఆయన "రుమాటోఆర్థరైటిస్" వ్యాధివల్ల బాధపడుతున్నట్టు డాక్టర్లు చెప్పారు. తాను లేచి తిరగకపోవడం వల్ల తన నియోజక వర్గంలోని అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు కొందరు దెబ్బ తినవచ్చునని శ్రీ రఘురామయ్య విచారం వ్యక్తపరిచారు.

శ్రీ రఘురామయ్యతో పోటీ చేస్తున్న అభ్యర్థులలో శ్రీ ఎం. గోవిందరావు చెప్పుకోదగిన పరిస్థితిలో లేడు శ్రీ రఘురామయ్యకు వ్యతిరేకంగా పోటీచేయడానికి ఆయన స్వతంత్రపార్టి టికెట్టు కోసం ప్రయత్నించాడు రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకత్వం నిరాకరించగా ఇండిపెండెంటుగా నిలబడ్డాడు. స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగాకు రాష్ట్రశాఖ నాయకత్వ నిర్ణయం విద్రోహంగా కనిపించి "నీకు బాండ ఉంటుంది లెమ్మ"ని గోవిందరావుగారికి అభయమిచ్చారు ఆ తేమి అందువల్ల గోవిందరావు గారికి ఎన్నికే దిగాని పోయేదిగాని పెద్దగా ఉండదు.

ఎవరికి వారే

గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికలలో మరోవిశేషమేమిటంటే పలానాపార్టీవారు పలానా అభ్యర్థినిబలపరుస్తున్నారని చెప్పలేము. ఒకపార్టీ రాష్ట్రనాయకత్వం పలానా అభ్యర్థిని బలపరచాలనుకుంటే స్థానిక కార్యకర్తలు అట్టి ఆదేశాలను తుచ తప్పకుండాపాటిస్తారనే హామీ ఎక్కడా లేదు. ఒక ఉదాహరణ-గుంటూరు-2. తెనాలి నియోజకవర్గాలలోని కమ్యూనిస్టులు పార్లమెంటరీ స్థానానికి తిరుగుబాటు కాంగ్రెస్ వాది అయిన శ్రీవడిపల్లి వెంకటనరసింహారావుపంతులుగారిని బలపరుస్తున్నారు. కారణమేమిటంటే పంతులుగారు గుంటూరు-2 నియోజకవర్గంనుండి అసెంబ్లీకి పామినేషన్ వేసినప్పటికీ అక్కడ రంగంనుండి నిష్క్రమించడానికి ఆయన అంగీకరించారు.

"మిగతా కులాల ఓట్లున్నీ నాకే"

నరసింహారావు పంతులుగారు 78వ వత్సరాల వృద్ధుడు. స్వాతంత్ర్య మహోద్యోధుడు. పాత గుంటూరులో ఆయన నది లంకతగల్లు. వారిని కలుసుకుని పరిస్థితి మాట్లాడాను కాంగ్రెసు అభ్యర్థి కులంతప్పించి మిగతాకులాన్నీ కులాలవారీగా తనకే వస్తాయని ఆయన అంటున్నారు. జనసంఘం తనను బలపరుస్తున్నట్టు చెప్పారు. వాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో పంతులుగారు చాలా దెబ్బలు తిన్నారు. కాంగ్రెసులో చేరడం. బైటికివచ్చడంలాటిసార్లుజరిగింది. పంతులుగారికి ప్రకాశంగారు రాజకీయ గురువు. 1952లో గుంటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. ఇప్పుడు గుంటూరు అసెంబ్లీ సీటుకు కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించి. విఫలుడై ఇండిపెండెంట్ అభ్యర్థిగా అసెంబ్లీకి, పార్లమెంటుకుకూడా పోటీ చేస్తున్నారు. మొదట తిరుగుబాటు కాంగ్రెస్ వర్గం పంతులుగారిని చేరదీసింది. కాని ఆఖరు క్షణంలో రఘురామయ్యగారు తన నియోజకవర్గంలోకి వచ్చే గుంటూరు అసెంబ్లీ సీటుకు తనకాస్థయల అంకమ్మగారనే అంతగా పేరులేని ఒక పెద్దమనిషిని సూచించడం వల్ల పంతులుగారికి టిక్కెట్టు దొరకలేదు. రఘురామయ్య గారిపై పంతులుగారు కత్తికట్టి. గుంటూరు పార్లమెంటరీ సీటుకు కామినేషన్ వేయడానికి ఇది కారణమైనది. ముఖ్యమంత్రిగారి అండ తనకు ఉన్నదని పంతులుగారి నమ్మకం. కాని స్వతంత్ర ప్రవృత్తి కలిగిన పంతులుగారివంటి వ్యక్తిని అసెంబ్లీకి తెచ్చుకోవడం ఉభయ వర్గాలలో ఎవరికీ ఇష్టం ఉన్నట్టు కనిపించదు. పేదల పాలిట పెన్నిధి అనే పేరైతే ఆయనకు ఉన్నదిగాని పలుకుబడి కలిగిన రాజకీయ పెత్తందారు లెవరికీ ఆయనంటే పరిచయదు. ఆయన పేరు చెబితే చాలా మందికి భయం. అదే ఆయనకు అపకారం చేస్తున్నది.

పంతులుగారిని గురించి ఒకకాంగ్రెస్ వాది వ్యాఖ్య: నడింపల్లిని ఎదిరించినిలిచే వాడిని రెండుసార్లు విజయం వరిస్తుంది. ఒకసారిఎన్నికలలో మరోసారికోర్టులో!

క్రాంగ్రెసేగాని కాస్త తేడా

నరసరావుపేట పార్లమెంటరీ నియోజక వర్గంనుండి పోటీచేస్తున్న కాంగ్రెసీ అభ్యర్థి శ్రీ మద్ది మదర్శనం పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులకు, ఆయనకు కాస్త తేడా ఉన్నది. నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గంలో ప్రచార మంటే మాటలతోపనికాదు.

పెద్ద బంగళాప్రక్కన పర్ణశాలలో ఆయన అవిసు.

కాలు మెదపకుండా అక్కడే కూర్చుని వారికి నీకికీ పనులు పురమాయిస్తూ లక్షలతోకూడిన వ్యాపారాలా దేవీలను నిర్వహిస్తుంటారాయన. అతురాలా అదేపద్ధతిలో ఎన్నికల ప్రచారాన్ని కూడా సాగిస్తున్నారు. తన జయాపజయాలను గురించి వదరకలు చెవిని పెట్టవద్దని ఆయన నన్ను కోరారు. జనప్రతినిధికి అక్కడ గెలవడం ఎంత కష్టమో ఆయన గ్రహించలేదని అనుకోలేము.

నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇందులో మూడు-నిడుదవోలు, తెనాలి, పినుకొండ యెరగొండపాలెం నియోజక వర్గాలలో కొందరిపేరు ప్రతిపక్ష అభ్యర్థులే గెలిచారు. మరికొంతమంది ప్రత్తిపాడు కూడా ప్రతిపక్షాలదే అంటున్నారు. నరసరావుపేట నియోజక వర్గంలో ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డికి. ఆయన ప్రత్యర్థికి మధ్య తీవ్రమైన పోటీ జరుగుతున్నది. అంతేగాక శ్రీ బ్రహ్మానందరెడ్డికి వోటు వేసే వారందరూ లోక్‌సభ సీటుకు సుదర్శనంగారినే అభిమానిస్తారని చెప్పలేము. ధనికుడైన శ్రీ సుదర్శనంతో పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఒకరు శ్రీ తెళ్ళ కృష్ణమ్మ-స్వతంత్రపార్టీ అభ్యర్థి. డిస్ట్రిక్ట్ జడ్జిగా పనిచేసి రిటైరైన వ్యక్తి. మితవాద కమ్యూనిస్టుపార్టీ కూడా అక్కడ పోటీ చేస్తున్నది-అభ్యర్థి శ్రీ బ్రహ్మానందం. పేదవర్గం వ్యక్తి. కార్మిక నాయకుడు. శ్రీ సుదర్శనంగారితో పోలిస్తే ఈ ఇద్దరికే ఎక్కువ అవకాశాలు ఉన్నాయేమోనని పిస్తుంది.

30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌తో సంబంధం ఉన్నప్పటికీ శ్రీ సుదర్శనం ఎన్నికలలో నిలబడటం ఇదే మొదటి పర్యాయం.

తారాగణ కోలాహలం

సినీ నటుడు శ్రీ అగ్గయ్య పోటీ చేస్తున్న ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గం చలనచిత్ర నటినటుల ప్రచార కోలాహలంతో సందడిగా ఉన్నది. సినీతారలఆకర్షణతో బ్రహ్మాండమైన సభలు జరుగుతున్నాయి. శ్రీ అగ్గయ్య ప్రత్యర్థికూడా సామాన్యుడు కాడు. ఆయన పేరు శ్రీ నారాయణస్వామి. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నారాయణస్వామి గెలిచి రెండవ సారి ఇదే నియోజక వర్గంనుండి పార్లమెంటుకు ఎన్నికైనారు.

కాంగ్రెస్ అభ్యర్థులలో కొందరు బ్రహ్మానందరెడ్డివర్గంవారు మరికొందరు సంజీవరెడ్డి వర్గంవారు కావడంవల్ల పార్టీ ప్రవక్తి లేకుండా ఎవరికి శక్తి యుక్తులను వారు ఉపయోగించుకుని ఎన్నికల సమరాన్ని సాగిస్తున్నారు. "జాతీయ మహా వంస్థ"గా "సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పే పార్టీ"గా పేరుపొందిన కాంగ్రెస్ ఈ నాడు ఒక పార్టీగా గుంటూరు జిల్లాలో ప్రచారానికి ఉపయోగపడటంలేదు. పార్టీ ప్రచారమనేది లోతైనమృగ్యం. అనేక నియోజకవర్గాలలో ప్రముఖ కాంగ్రెస్ వాదులు అతిశార కాంగ్రెస్ అభ్యర్థులను బాహాటంగా వ్యతిరేకిస్తున్నారు. దాదాపు ప్రతి కాంగ్రెస్ అభ్యర్థి ఇంటి నుండే ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నాడు. అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీల ప్రచార కార్యాలయాలు మట్టుకు అహోరాత్రాలునందడిగాఉంటున్నాయి

కులాల రణరంగం

అసెంబ్లీ స్థానాలలో ముఖ్యంగా చెప్పవలసినది నరసరావుపేట నియోజక వర్గం. ఇది ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పోటీచేస్తున్న సీటు. ఆయనతో పోటీచేస్తున్న వ్యక్తి శ్రీ కె.వెంకటేశ్వర్లు. ఇది శ్రీ బ్రహ్మానందరెడ్డికి. శ్రీ వెంకటేశ్వర్లుకు మధ్య పోటీఅనడంకంటె రెండు కులాల మధ్య ఘోర ఎన్నికల పోరాటమనడం సబబు. శ్రీ వెంకటేశ్వర్లు వైశ్యకులస్థుడు. అయితే ఆయన పను బలపరచిఅహోరాత్రాలు శ్రమిస్తున్నది శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి గారి వర్గం. (శ్రీ చంద్రమౌళి త్రిందటి సారి శ్రీ బ్రహ్మానందరెడ్డితో పోటీ చేసారు) శ్రీ బ్రహ్మానందరెడ్డి పక్షాన ఆయనసోదరుడు శ్రీ రామవెంగళరెడ్డి నాయకత్వం వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

నరసరావుపేట నియోజకవర్గంలో ఈరోజు ఎక్కడ చూసినా కాంగ్రెస్ లేక స్వతంత్రపార్టీ పతాకాలతో అలంకరించిన వందలాది జీపులు. అంబాసిడర్ కార్లు కనిపిస్తాయి. ఈ నియోజకవర్గంలోని హరిజనులు. క్రిస్టియన్లు ఎవరివైపు మొగ్గితే గెలుపు వారిదని చెప్పవచ్చు. పొగాకుకంపెనీల ధనాఢ్యులు నడుంకట్టి అక్కడ రంగంలో తిరుగుతున్నారు.

నరసరావుపేట పట్టణంలో వైశ్యులు చాలామంది ఉన్నారు. అంతేగాక వెంకటేశ్వర్లు అండన ఉన్న కులం వారు. స్వతంత్ర కమ్యూనిస్టుపార్టీల వారుకూడా పట్టణంలో బలంగా ఉన్నారు. అందువల్ల పట్టణం వోటర్ల మీద ముఖ్యమంత్రివర్గంవారు ఎక్కువ ఆశపెట్టుకున్నట్టు కనిపించడంలేదు. ఇతర వోట్లు ఇంటింటికీ తిరిగి తీవ్ర ప్రచారం చేసున్నారు.

8 సీట్లు ఖాయం

చేమూరు నియోజకవర్గంలో పోటీ కూడా తీవ్రంగానే ఉన్నది. కాంగ్రెసీ స్వతంత్రపార్టీ మధ్య ఇక్కడ ముఖాముఖి పోటీ ఇక్కడ ప్రత్యర్థులందరూ అన్ని విధాలా సమఉజ్జీలే గనుక ఎవరు ఎక్కువ ఖర్చుపెడితే వారిదే విజయమని అనుకుంటున్నారు. ఒంగోలు. ప్రత్తిపాడు. వినుకొండ. గుంటూరు-1 నియోజక వర్గాలలో పోటీలు కూడా తీవ్రమైనవేనని చెప్పవచ్చు.

మొత్తం మీద గుంటూరు జిల్లాలో కాంగ్రెసీ ఎనిమిదిస్థానాలు గెలుచుకోవచ్చు. రేపల్లె. తెనాలి. చీరాల. సంతమాగులూరు. నరసరావుపేట. గుంటూరు-2. వాడికొండ. పెదకూరపాడు). దుగ్గిరాల. మాచెర్లనియోజకవర్గాలలో ఇండిపెండెంట్లు (మాజీ కాంగ్రెస్ వాదులు) గెలవవచ్చు. ఇతర స్థానాలను స్వతంత్ర పార్టీవారు కమ్యూనిస్టులు చెరివగం గెలుచుకోనవచ్చు.

సంపన్న ప్రజల సరదా

కృష్ణా జిలాలలో పుష్కలంగా వరి పండే గుంటూరు జిల్లా డెల్టా ప్రాంతాల ప్రజలు ఎక్కువమంది సంపన్నులు. రైతాంగంలో సంతృప్తి కనిపిస్తుంది. వారికి ఎన్నికలకంటే అదొక సరదా. మరీ పేదవర్గాలలో మట్టుకు ఎవరు ఎన్నికైతే మనకేమిటన్న భావంఉన్నది. ఏ కారణాలవల్లనైతే నేమిగాని పట్టణ ప్రాంతాలప్రజలకుకూడాఎన్నికలన్నా పార్టీలు. రాజకీయాలన్నా బాబాపు ఇదే భావం ఉన్నది.

పట్టణవాసుల అసంతృప్తి

గుంటూరు పట్టణంకూడా సంపన్నమైనదే. జిలాలా సమారు రెండు లక్షలు. పొగాకువ్యాపార కేంద్రం గనుక పుష్కలంగా ధనచెలామణిజరుగుతుంది. రింగురోడ్డుచుట్టూబ్రహ్మాండమైన బంగాలాలు ఆతిథిగృహాలు ఎన్నోకనిపిస్తాయి ఐతే ఇంతపెద్ద భవనాలమధ్య మురికి కూపాలు ఉన్నాయి. అనేక రోడ్లు దుమ్ముతో నిండిఉంటాయి. కాలంవాటి నుండి డ్రైనేజి సౌకర్యం వస్తుందని వినడమేగాని అది కనుచూపు మేరలో కనిపించదు. ఇవన్నీచూస్తుంటే మధ్యతరగతివర్గంవారికి పాలకవర్గంపట్ల ద్వేషం పుట్టక తప్పదు మరి. లోలోపల ఉండే ఈ అసంతృప్తిని ఇంకా రెచ్చగొట్టడానికన్నట్లు విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మెఒకటి జరుగుతున్నది. ఈ సమ్మె మూలంగామంచినీరుకూడా కరువైనది మునిసిపాలిటీవారి నీళ్ళట్యాంకులు ఖాళీగా ఉన్నాయి. విద్యుచ్ఛక్తి లేక పోతే మోటార్లెలా పనిచేస్తాయి? టాంకులలోకి నీళ్లెలా పంపిస్తారు? ఇట్టిఅశాంతియాలు సహజంగా సన్నకారు జనంలో చికాకు, ద్వేషంకూడా కలిగిస్తున్నాయి.

తన కుటుంబావస్థలు చెప్పుకుని ఒక వ్యాయవాది అన్నాడు: "అసలు నేనెందుకు వోటు వెయ్యాలి" అని.

ఒక ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ అగ్రహాన్ని ప్రజలవారి మీదికి మళ్ళించి. "ఈ రాజకీయ నాయకులను పైకెక్కించి ది మీరేనని"ఆరోపించారు.

రిక్షా త్రొక్కి జీవించే ఒక గ్రామీకుడన్నాడు:

"ఎవరు అన్నుతున్నారనేది కాదు అనవసరం. ఎవడిచ్చినా డబ్బు పుచ్చుకుంటాను" అని మనలోమాటగాఅన్నాడు. "కాని వోటుమట్టుకు కాకు నచ్చిన వాడికే ఇస్తా."

క్షీణించిన సంస్థ

కాంగ్రెస్ అభ్యర్థులు కొందరు గెలవవచ్చు కొందరు ఓడవచ్చు. ఏది ఏమైనా పార్టిమటుకు జిల్లాలో పూర్తిగా దెబ్బతిన్నది. జాలుగవ జనరల్ ఎన్నికలతో గుంటూరుజిల్లాలో కాంగ్రెస్ సంస్థ నామమాత్రంగా మిగలవచ్చు. ఈ పరిస్థితికి కారణం కాంగ్రెసే జలహీనతకాదు కాంగ్రెస్‌బలం! గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ అనేది ఎక్కడున్నది అంటున్నది శ్రీ నడింపల్లి మాత్రమే కాదు ఎక్కడవిన్నా ఇదేమాట. జిల్లాకాంగ్రెస్ కాయకులలో ఒకరు అన్నట్టు టిక్కెట్టు దొరికిన ఎవరో కొద్దిమంది తప్పిస్తే పార్టీ నివిట్టుకుని ప్రాణాలాదేవారు లేరు.

70 ఏళ్లు పైబడిన ఒక వృద్ధ కాంగ్రెస్‌వాది విమగుంటీ అన్నారు "పార్టీ ఏదైతేనేమి. ఇష్టమైనవాడికి వోటు ఇచ్చేస్తాను" అని.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంతరాయం

విద్యుచ్ఛక్తి సరఫరా దెబ్బ తినడమే కారణమని వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10

విద్యుచ్ఛక్తి సరఫరాకు ఇటీవల కలిగిన అంతరాయాల ఫలితంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా కుంటువడినది.

తాడేపల్లి - మాచర్ల విద్యుచ్ఛక్తి ప్రసారం లైనును సంబంధిత రేకళకులు బదవపారి విచ్ఛిన్నం చేసినట్టు విద్యుచ్ఛక్తి లోర్డు కార్యదర్శి ప్రకటించారు

విద్యుచ్ఛక్తి సరఫరా సవ్యంగా లేకపోవడంతో డామ్ గేట్లు మూయడంలో ఇబ్బందులేగిందని. డీజెల్ యంత్రాలద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పాదన చేయవలసి వచ్చిందని అయన వివరించారు.

ప్రచారం చేసున్నారు.

8 సీట్లు ఖాయం

చేమూరు నియోజకవర్గంలో పోటీ కూడా తీవ్రంగానే ఉన్నది. కాంగ్రెసీ స్వతంత్రపార్టీ మధ్య ఇక్కడ ముఖాముఖి పోటీ ఇక్కడ ప్రత్యర్థులందరూ అన్ని విధాలా సమఉజ్జీలే గనుక ఎవరు ఎక్కువ ఖర్చుపెడితే వారిదే విజయమని అనుకుంటున్నారు. ఒంగోలు. ప్రత్తిపాడు. వినుకొండ. గుంటూరు-1 నియోజక వర్గాలలో పోటీలు కూడా తీవ్రమైనవేనని చెప్పవచ్చు.

మొత్తం మీద గుంటూరు జిల్లాలో కాంగ్రెసీ ఎనిమిదిస్థానాలు గెలుచుకోవచ్చు. రేపల్లె. తెనాలి. చీరాల. సంతమాగులూరు. నరసరావుపేట. గుంటూరు-2. వాడికొండ. పెదకూరపాడు). దుగ్గిరాల. మాచెర్లనియోజకవర్గాలలో ఇండిపెండెంట్లు (మాజీ కాంగ్రెస్ వాదులు) గెలవవచ్చు. ఇతర స్థానాలను స్వతంత్ర పార్టీవారు కమ్యూనిస్టులు చెరివగం గెలుచుకోనవచ్చు.

సంపన్న ప్రజల సరదా

కృష్ణా జిలాలలో పుష్కలంగా వరి పండే గుంటూరు జిల్లా డెల్టా ప్రాంతాల ప్రజలు ఎక్కువమంది సంపన్నులు. రైతాంగంలో సంతృప్తి కనిపిస్తుంది. వారికి ఎన్నికలకంటే అదొక సరదా. మరీ పేదవర్గాలలో మట్టుకు ఎవరు ఎన్నికైతే మనకేమిటన్న భావంఉన్నది. ఏ కారణాలవల్లనైతే నేమిగాని పట్టణ ప్రాంతాలప్రజలకుకూడాఎన్నికలన్నా పార్టీలు. రాజకీయాలన్నా బాబాపు ఇదే భావం ఉన్నది.

పట్టణవాసుల అసంతృప్తి

గుంటూరు పట్టణంకూడా సంపన్నమైనదే. జిలాలా సమారు రెండు లక్షలు. పొగాకువ్యాపార కేంద్రం గనుక పుష్కలంగా ధనచెలామణిజరుగుతుంది. రింగురోడ్డుచుట్టూబ్రహ్మాండమైన బంగాలాలు ఆతిథిగృహాలు ఎన్నోకనిపిస్తాయి ఐతే ఇంతపెద్ద భవనాలమధ్య మురికి కూపాలు ఉన్నాయి. అనేక రోడ్లు దుమ్ముతో నిండిఉంటాయి. కాలంవాటి నుండి డ్రైనేజి సౌకర్యం వస్తుందని వినడమేగాని అది కనుచూపు మేరలో కనిపించదు. ఇవన్నీచూస్తుంటే మధ్యతరగతివర్గంవారికి పాలకవర్గంపట్ల ద్వేషం పుట్టక తప్పదు మరి. లోలోపల ఉండే ఈ అసంతృప్తిని ఇంకా రెచ్చగొట్టడానికన్నట్లు విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మెఒకటి జరుగుతున్నది. ఈ సమ్మె మూలంగామంచినీరుకూడా కరువైనది మునిసిపాలిటీవారి నీళ్ళట్యాంకులు ఖాళీగా ఉన్నాయి. విద్యుచ్ఛ

కావలెను

రోలింగ్‌షట్టర్స్, స్టీల్ కిటికీలు, తలుపులు, కొలాప్సబుల్ గేట్లు మొదలగు వాటికి ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా పబ్లిసిటీ ఏజంట్లు కావలెను. తయారు చేసినవారు శాంజీ బ్రదర్స్ అఫ్ సియోన్-ట్రాంజిట్‌రోడ్, చెంబూర్ బొంబాయి-11 శాంజీ బ్రదర్స్‌కు పంపండి.

శాయంపేట(జాగీరు)పంచాయతీ
టెండరు నోటీసు

వరంగల్ జిల్లా, శాయంపేట పంచాయతి పర్ పంచ్‌గారిచే ది. 15-2-67న మధ్యాహ్నము 3గంటలకు పంచాయతి భవన నిర్మాణము చేయుటకుగాను సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండర్లు అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు పోలైన టెండరు వార్ల సమక్షమున తెరువబడును. పనియొక్క మేటు మొత్తం రూ. 5000/- ధరావతు రూ. 250/- కట్టియున్నది.

వి. లింగయ్య
సర్ పంచ్

(R-4178)

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 1956 చట్టం ప్రకారం ఏర్పాటైనది)

హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

సికిందరాబాద్, డిస్ట్రిక్ట్ రోడ్‌లో 8576లో నివసించుచున్న శ్రీ గొర్తి సూర్యనారాయణగారి పేర బొంబాయి మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్స్ సొసైటి లిమిటెడ్, బొంబాయి చేయివ్వబడిన జీవితబీమా పాలసీ నెంబర్ 331191 పోయినట్టు తెలియజేయడమైనది.

ఈ తేదీనుండి ఒక నెలలోపు అభ్యంతరం రాని యెడల డూప్లికేట్ పాలసీ యివ్వబడును.

(సం) బి. రాము
డివిజనల్ మేనేజర్

స్థలం: హైదరాబాద్
తేది: 12-2-67

ఆర్-4179.

జయప్రదమైన 22 వ వారం

అందరూ మాదవలసిన చిత్రం!
పి.వి.ఎమ్. ప్రొడక్షన్స్
తేత మనసులు
డైరెక్షన్: కృష్ణన్ పంజు
శోభన్‌బాబు-జమున-రాజశ్రీ-జగ్గయ్య-రేలంగి-రమాప్రభ-రాజబాబు-అల్లు రామలింగయ్య

దీపక్-హైద్రాబాద్
2-00, 5-45, 9-30
ప్రభాత్-అమ్మంమెట్టు
అశోక్-నిజామాబాద్
లక్ష్మి-రామవరం రోజ్-కరీంనగర్
నరసింహా-నాగార్జునసాగర్

నేడే చూడండి! నేడే చూడండి!!

"మేరే సనమ్"
(కలర్)
ఆశాపరేఖ్, విశ్వజిత్, ప్రాణ్, ముంతాజ్
అమర్ (చిల్కలగూడ)
నేడు, రేపు 3 ఆటలు: 3-00, 6-30, 9-30

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, M.E.E. Editor: Gene Sentry.

రాష్ట్రంలోని కల్లుగీత పనివారికి కనీస వేతనాల నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

రాష్ట్ర ప్రభుత్వం గీత పరిశ్రమలో పనిచేయు ఈ క్రింది వారికి కనీస వేతనాలు నిర్ణయించింది. ప్రభుత్వ గెజెటులో ప్రకటించిన తేదీ నుండి ఇవి అమలులోకి వస్తాయి.

కల్లు గీత శ్రామికవర్గం వివరాలు:- ఈతచెట్లు తాటిచెట్లు కొబ్బరిచెట్ల నుండి కల్లుతీయువారు కల్లులమ్మేవారు కల్లు సరఫరాచేసేవారు. డిపోలలో పనిచేయు సిబ్బందిలో సీసాలు శుభ్రంచేసి వాటిలో కల్లునింపేవారు, పార్టుటైమ్ సిబ్బంది చౌకీదార్లు గుమాస్తాలు. ముస్లీలు ఇతర పనులుచేసే సిబ్బంది ఉంటారు. రవాణా సిబ్బందిలో ట్రక్కులారీ డ్రైవర్లు. క్లీనర్లు ఇతరపనులుచేసే సిబ్బంది ఉంటారు.

గీతపనివారు-రోజుకు 25 ఈతచెట్ల నుండికల్లుతీయువారికి విడివిడిగా వెలకు 125రూపాయల వేతనము రోజుకు 15 తాటిచెట్లనుండి కల్లు తీయువారికి విడివిడిగా వెలకు 150 రూపాయల వరుమానము రోజుకు 15కొబ్బరిచెట్ల నుండి కల్లు గీయువారికి విడివిడిగా వెలకు 150 రూపాయల వేతనం లభిస్తాయి. డిపోలకు కల్లుసరఫరా చేసేవారు డిపోలలో పనిచేయుసిబ్బందికి 1961జనాభాలెక్కలప్రకారం 20వేలు అంతకుపైగా జనాభా ఉన్న ప్రాంతాలకు సంబంధించిన వారికి విడివిడిగా రోజుకు 5 రూపాయల వేతనం తదితర ప్రాంతాలకు చెందిన వారికి విడివిడిగా రోజుకు 3రూపాయల వేతనం లభిస్తాయి. సీసాలను శుభ్రముచేసి వాటిలో కల్లు నింపేవారికి 1961 జనాభా లెక్కల ప్రకారం20వేలు అంతకుపైగా జనాభా ఉన్న ప్రదేశాలకుచెందినవారికి రోజుకు విడివిడిగా 4 రూపాయలు వేతనం ఇతర ప్రాంతాలకుచెందినవారికి రోజుకు విడివిడిగా 3రూపాయల వేతనం ముడుతాయి.

పార్టుటైమ్‌సిబ్బందికి విడివిడిగా వెలకు 90రూపాయల వేతనము చౌకీదార్లకు విడివిడిగా 100 రూపాయల వేతనము గుమాస్తాలు ముస్లీలకువెలకు విడివిడిగా 150రూపాయలజీతము ఇతరపనులుచేసే సిబ్బందికి వెలకు విడివిడిగా 90 రూపాయల వేతనము లభిస్తాయి.

రవాణా సిబ్బంది

ట్రక్కు లేక లారీ డ్రైవర్లకు వెలకు విడివిడిగా 150 రూపాయలు. ట్రక్కు లేక లారీక్లీనర్లకు విడివిడిగా వెలకు90 రూపాయలు ఇతరపనులుచేసే సిబ్బందికి వెలకు విడివిడిగా 90 రూపాయల కనీస వేతనాలను నిర్ణయించారు. పైన పేర్కొన్న పనులుచేయడానికి నియుక్తులయ్యే పిల్లలకు ఆయా ప్రాంతాలలోని పెద్దవారికి నిర్ణయించిన కనీస వేతనాలలో 75శాతంమేరకు వేతనాలు చెల్లిస్తారు.

వెలపరి వేతనాలు పేర్కొనని వారి విషయంలో వారికి నిర్ణయించిన దిన వేతనాలేట్లను 26తో హెచ్చించగా వచ్చినమొత్తాన్ని వెలవేతనంగాచెల్లించడమవుతుంది. దిన వేతనం నిర్ణయించడానికి వెలవేతంరేట్లను 30 రోజులకు విభజించి వేతనంరేట్లను లెక్క కట్టడం జరుగుతుంది.

1961వ సంవత్సరపు జనాభాలెక్కల ప్రకారం 20వేలుఅంతకుమించి జనాభా ఉన్న ఈ క్రింది ప్రాంతాలలోని గీత పారిశ్రామిక సహకారసంస్థల ఉద్యోగులకుకూడ కల్లుగీత పనివారికి నిర్ణయించిన ఈ కనీసవేతనాలరేట్లుప్రస్తాయి.

1961 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం 20వేలు అంతకుమించిజనాభా కలిగిన ప్రాంతాల పేర్ల వివరాలు: హైదరాబాదునగరం, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వరంగల్ రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, వెల్లూరుబందరు(మచిలీపట్నం)కర్నూలు నిజామాబాదు, తెనాలి, విజయనగరం ఆదోని, కొత్తగూడెం. విజయపురి, అనంతపురం. ప్రొద్దుటూరు. కడప, గుంతకల్లు చిత్తూరు,అనకాపల్లి,చీరాల, గుడివాడ, భీమవరం.నంద్యాల.ఖమ్మం. తిరుపతి, ఒంగోలు, మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, బాపట్ల. హిందూపురం పొమర్లకోట, కరీంనగరం,నర్సాపూర్.

ప్రధానికి శస్త్రచికిత్స

(1 వ పేజీ తరువాయి)

ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె సందేశం పంపించారు.

అధికార ప్రకటన

శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంకాలం 5-45 గంటలకు వెల్లింగ్టన్ ఆసుపత్రిలో చేరారు. ఫిబ్రవరి 8 వ తేదీ సాయంకాలం భువనేశ్వర్ సభలో తగిలిన గాయంవల్ల ఆమె ముక్కుకు శస్త్రచికిత్స చేయించుకోవడానికి, కడలుతున్న పన్నుకు చికిత్స చేయించుకోవడానికి ఆమె ఆసుపత్రిలో చేరారు. ఆమె ముక్కుదూలం పగిలిందనీ కొంచెం ప్రక్కకు తొలగిందనీ నేటి ఉదయం తీసిన ఎక్స్‌రేఫొటోలో తెలిసింది అని నేటి రాత్రి చేసిన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

శస్త్రచికిత్సకు ఆమె బాగానే తట్టుకొన్నారు, ఆమె సంతృప్తికరంగాకోలుకొంటున్నారు. అయితే శస్త్ర చికిత్స కోసం ఇచ్చిన మత్తుమందు ప్రభావం దిగిపోవడానికీ, ఇంకా కొంతపరీక్షచేయడానికీ వీలుగాఆమెనేటిరాత్రంతా ఆసుపత్రిలోనే ఉంటారని కూడా ఈ ప్రకటన వివరించింది.

కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని ఆమెకు డాక్టర్లు సలహా ఇచ్చారు. ఆమె పర్యటన కార్యక్రమాలన్ని రద్దయినాయి.

1971 తరువాత ధాన్యాల దిగుమతి

(1 వ పేజీ తరువాయి)

పద్ధతి 75 లక్షల ఎకరాల మేరలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించింది.

1967-68 లో ఎక్కువ రాలుబడి ఇచ్చేచిత్తినాలకార్యక్రమం అమలుజరిగే ప్రాంతాలకు 5 లక్షల టన్నుల ఎరువులను సరఫరా చేయడానికి కూడా ఏర్పాట్లు జరిగాయి.

ఒకటికన్నా ఎక్కువ పేరులను ఒకే సారిగా నాటే కార్యక్రమం అమలు జరిగే ప్రాంతాలలో శీఘ్రంగావంటచేతికి వచ్చేధాన్యాలు, అపరాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

చిన్నతరహా నీటివనరుల అభివృద్ధి నీటివనరులను పూర్తి పరిమితి మేరకు ఉపయోగించడానికి సమగ్ర పథకం వ్యవసాయానికి ఉపకరించే యంత్రాల ఉత్పత్తిని పెంచడం అనేది నేడు ప్రకటించిన చర్యలలో ముఖ్యమైనవి.

ఎక్కువపంట రాలుబడినిచ్చే విత్తనాల కార్యక్రమం క్రింద. నీటి సదుపాయాలున్న ప్రాంతాలలో 60 లక్షల ఎకరాలలో వరిపంట. 35 లక్షల ఎకరాలలో. గోధుమ. 55 లక్షల ఎకరాల భూమిలో ముతక ధాన్యాలు పండించాలని సంకల్పించడం జరిగింది.

అమెరికా ఒప్పందం షరతులపై చర్చలు

20 లక్షల టన్నుల ఆహార ధాన్యాల సరఫరా గురించి వచ్చే వారం నంతకాలు చేయవలసిఉన్న ఒప్పందం షరతులపై మంత్రివర్గ ఉపసంఘం నేడు చర్చించింది.

ప్రధాని నివాసంలో జరిగిన ఈ ఉపసంఘసమావేశానికి ఆహార, వ్యవసాయ ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రులు హాజరైనారు. అమెరికన్ అధ్యక్షునిప్రతినిధిగా గత మాసం ఇక్కడికి వచ్చిన రాస్టోయ్‌తో ఈమూడుశాఖలమంత్రులు చర్చలు జరిపారు.

మంత్రివర్గ ఉపసంఘం స్థూలంగా ఆమోదించటంతో. అధికారులు ఇక మిగిలిన వివరాలను రూపొందిస్తారు.

అమెరికా రాయబార కార్యాలయ ఉద్యోగులకు భారతీయ అధికారులకు మధ్య చర్చలు నిన్న ప్రారంభమైనాయి. రేపు వారు తిరిగి సమావేశం కానున్నారు.

నగరంలో ఎన్నికల విశేషాలు:

ఆసఫ్ నగర్‌లో మండల కాంగ్రెస్ కమిటీలు సహకరిస్తే కాంగ్రెస్ గెలిచే అవకాశం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఆసఫ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ, మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అభ్యర్థులు కూడా పోటీ చేస్తున్నప్పటికి జనసంఘమే తమ "ప్రధమ శత్రు"వని కాంగ్రెస్ వారు అభిప్రాయ పడుతున్నారు.

గత జనరల్ ఎన్నికలలో జనసంఘ అభ్యర్థికి 302 వోట్లు మాత్రమే వచ్చాయి. స్వతంత్రపార్టీ ఏదో లాంఛనం కోసం పోటీ చేస్తున్న దేతప్ప, దానికి బలమేమీ ఉన్నట్టు కనిపించడంలేదు. గోడలమీద మాత్రం ఎక్కడ చూచినా స్వతంత్రపార్టీ నక్షత్రం గుర్తులే కన్పిస్తున్నాయి.

మజ్లిస్ ముస్లింల బలాన్ని నమ్మి కన్తూ, తనబలాన్ని పెంచుకొంటున్నది. జనసంఘం కాంగ్రెసే వోట్లనే అధికంగా చీల్చుకొంటూ దానికి ప్రధానమైన పోటీగా తయారైంది. ఒకరి వోట్లను మరొకరు చీల్చుకోవడానికై కాంగ్రెస్ వారులు, జనసంఘం వారు పోటీ పడుతుండడంవల్ల 35 వేల ముస్లిం వోటర్ల మద్దతుగల మజ్లిస్ అభ్యర్థి గెలిచివా గెలవవచ్చునని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

నగరంలోని ఏ ఇతర నియోజకవర్గంలోనూ ఇంతగా గోడలను చెడగొట్టడం జరగలేదు. ఈ మనకార్యంలో ఈ బాలుగు పార్టీలు దాదాపు సమాన భాగాలనే పంచుకొన్నాయి

స్థానిక సమస్యలకే ప్రాధాన్యం

ఈ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం ప్రధాన సమస్యలకంటె వ్యక్తిగత విషయాలు. ప్రాధమికావసరాలను గురించే ఎక్కువగా జరుగుతున్నది. మరొకసారి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి, ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ ఎమ్.ఎమ్. హాషిమ్‌ను దేశం ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎవరూ ప్రశ్నించడం లేదు తమకు కుళాయిలు లేవనీ ఈ ప్రాంతాన్నో, ఆ ప్రాంతాన్నో నిర్లక్ష్యం చేశారని మాత్రమే వారు అంటున్నారు.

విచిత్ర పద్ధతిలో ప్రచారం

ఇక్కడ ప్రచారం చాలావిచిత్ర పద్ధతిలో జరుగుతోంది. శ్రీహాషిమ్ ముస్లిం కాదని మజ్లిస్ అంటూంటే, ఆయన ముస్లిం తమక అయనను వోడించాలని జనసంఘం అంటున్నది.

మండల కాంగ్రెస్ కమిటీల సహాయ నిరాకరణ?

కాంగ్రెసుకు రెండు మతాల ప్రజల సామరస్యత, సహాయం ఉన్నవనీ, మండలి కాంగ్రెసు కమిటీలు సంపూర్ణంగా సహకరించినట్టయితే తాను తప్పక గెలుస్తాననీ కాంగ్రెసు చెబుతున్నది.

జనసంఘం అభ్యర్థిగా పోటీచేస్తున్న వ్యాయవాది శ్రీ శ్రీహరికి కొందరు ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల మద్దతు ఉన్నట్టు తెలుస్తున్నది.

ముస్లింలకు దామాషా పద్ధతి ప్రాతినిధ్యం కావాలని మజ్లిస్ అభ్యర్థి శ్రీ ఇస్మాయిల్ జబీ అంటున్నారు.

స్వతంత్రపార్టీ అభ్యర్థి లెఫ్టినెంట్ కర్నల్ మదర్నవ్ సింగ్ ఇంటింటికి తిరిగి ప్రచారంచేసుకొంటున్నారు. ఈ నియోజకవర్గంలో సైన్యంలోపనిచేసి ఉద్యోగ విరమణ చేసినవారి వోట్లు కూడా ఉన్నాయి. ఈ వోట్లు అటు శ్రీ సింగ్‌కూ, ఇటు శ్రీ ఇస్మాయిల్‌కూ చీలిపోవచ్చు. శ్రీ ఇస్మాయిల్ కూడా లోగడ సైన్యంలో పనిచేసినవారే.

1957, 1962 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుకు ఇంత తీవ్రమైన పోటీలేదు. తన పాతబలాన్ని నిలబెట్టుకోవడమేకాక, కొత్తవోటర్లను కూడా సంపాదించుకోవడం కాంగ్రెసుకు ఇప్పుడు అవసరమైంది.

వోటర్ల నిర్లిప్తత

అభ్యర్థులు ఎంత తీవ్రంగా ప్రచారం చేసుకొంటున్నప్పటికీ వోటర్ల లో మాత్రం అంతగా ఆసక్తి కనిపించడం లేదు.

ఈసారికూడా కాంగ్రెసే గెలువవచ్చు. కాని లోగడ ఎన్నికలలో వచ్చినంత మెజారిటీ మాత్రం లభించిక పోవచ్చు.

పాల్‌ఘాట్ బ్యాంకులో విచిత్రమైన చోరీ

కోయంబత్తూరు, ఫిబ్రవరి 10 (పి.టి.ఐ)

ఇక్కడి 32 మైళ్ళదూరంలో నున్న పాల్‌ఘాట్‌లో నిన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానుండి ఒక పేడ్‌పోస్టుమన్ ఒక కానిస్టేబుల్ 62 వేల రూపాయల చెక్కుకు డబ్బు పుచ్చుకొన్నప్పుడు వది వేల రూపాయల నోట్లకట్ట కనిపించలేదని ఈ కట్టలో పదిరూపాయలనోట్లు ఉన్నాయని ఇక్కడి బ్యాంకుకు అందిన సమాచారం తెలియజేసింది.

బ్యాంకు కౌంటర్ వద్ద జరిగిన ఈ "విచిత్రమైన చోరీ"పై పోలీసులు తర్వాత శోధిస్తున్నారు.

ఎన్నికల ఫలితాలపై కమ్యూనిస్టుల అంచనాలు

(1వ పేజీ తరువాయి)

మెంటు స్థానాలు గెలుచుకోగలదనేది కూడా సుస్పష్టం.

ప్రశ్న:- లోక్‌సభలో కాంగ్రెసుకు తిరుగులేని మెజారిటీ లభించనిపక్షంలో వారితో కలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు మీకు సమ్మతమేనా? అట్టి పరిస్థితులలో మీపార్టీ వహించే పాత్ర ఏమిటి?

డాంగే:- ఈ వాడు కాంగ్రెసు 1962 నాటి స్థితిలో లేదు. ఉత్తరప్రదేశ్, బీహార్ లలో కనిపిస్తున్న రీతిలో, ఇప్పటికీ వైరుధ్యపూరితమైన విభిన్న వర్గాల మిశ్రమ పక్షంగా కాంగ్రెసు తయారైనది

మనకైతే మాము ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావలసినంత మెజారిటీ లభించకపోతే. స్వతంత్రపార్టీ వంటి మితవాదపక్షంతోకలసి మిశ్రమవర్గం ఏర్పాటుకు కాంగ్రెసు పరుగులెత్తుతుంది. అప్పుడు ఏయే వర్గాలు ఏవిధంగా సంమిళితమౌతాయనేదానిపై ఊహాగానాలు వర్ధిల్లు.

కాంగ్రెసు వాదులు, మహారాజులూ స్వతంత్రపార్టీ వారు ఇప్పుడు ఇచ్చిపుచ్చుకొంటూ అటూ ఇటూ మారుతుండే శకునులుగా తయారైనారు.అమెరికన్లతో లాలూచీపడి. మనదేశంలో గుత్త వ్యాపార వర్గాలవారు ఈ పరిణామాలలో నిర్ణయాత్మకశక్తిగా ఆవిర్భవించడానికి యత్నిస్తున్నారు.

అయితే అసలు ఇంతకూ ప్రజలు ఏ విధంగా నిర్ణయించనున్నారో వేచి చూడవలసిఉన్నది. ఈ సారి ప్రజల యోచన లేలాఉన్నాయో ఊహించడానికి వీలులేదు.

కాంగ్రెస్‌తో మిశ్రమ మంత్రివర్గ ప్రసక్తే లేదు

ఇ. ఎమ్. ఎస్:- కాంగ్రెసేతోకలసి మిశ్రమ మంత్రివర్గంలో మేముపాల్గొనే ప్రసక్తేలేదు. పరిస్థితులు అనుకూలిస్తే కాంగ్రెసేతర ప్రభుత్వం నెలకొల్పే విషయంలోనే సముచితపాత్ర నిర్వహిస్తుంది.

ప్రశ్న:-రామన్న ప్రధాని హిందీయేతరభాషాప్రాంతానికిచెందినవ్యక్తిగా ఉండాలని ప్రముఖవాయకుడొకరు ఇటీవల అన్నారు. మీరు ఏకీభవిస్తారా?

డాంగే:-భాష లేక మతం,లేక కులం ప్రాతిపదికపై ప్రధాన మంత్రి నిర్ణయించడం మాకు సమ్మతంకాదు.

ఆ వ్యక్తి పార్టీకిచెందినవారు, కార్యక్రమం ఏమిటి అర్హతలేమిటి అనేవి తెలుసుకోవాలని కోరుకుంటాము. ఇంతవరకు వచ్చిన వారంతా ప్రజలకునిరాశ నిస్పృహ కలిగించారు.

భాష, ప్రాంతంకన్నా విధానాలు ముఖ్యం

ఇ.ఎమ్.ఎస్:- ప్రధాని అయినవ్యక్తి ఏప్రాంతానికి చెందినవారన్నది ప్రధాన సమస్యకాదు. ఆ ప్రభుత్వం అనుసరించే మౌలిక విధానాలేమిటనేదే ముఖ్యం.

ప్రశ్న:-మీరేమోకాంగ్రెసీనుతొలగించాలంటారు. కాంగ్రెసు వోడిపోతే దేశ సమైక్యత, సమగ్రతకు ముప్పు అని మరి కొందరంటున్నారు. మీ వ్యాఖ్య ఏమిటి?

కాంగ్రెస్ పరిపాలన దేశానికి ముప్పుచేటు

డాంగే:- కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో కలిగిన హానికంటే ఎక్కువగా నష్టం ఆ పార్టి వోడిపోతే కలుగలోపలు ఇంతకంటే పరిస్థితి విషమించేదేమీలేదు.

ఇప్పుడుదొడ్డిదారినిప్రవేశిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదులు, కాంగ్రెసు ఓడిపోయి మితవాదులతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పరిస్తే, విరి గుమ్మంలో నుంచి ప్రవేశించే నీలు కలుగుతుంది.

ఇ.ఎమ్.ఎస్:- దేశ సమైక్యత సమగ్రతలకు కాంగ్రెస్ ప్రభుత్వ ముప్పు లేదు అనేది అనుక్షణైకవేద్యం, భాషా సమస్యపై అవకతవకలు. రాష్ట్రాల మధ్య ఆర్థికహితంగా సరిహద్దులనునిర్ణయించడం, నాగా మిజో ప్రాంతాలలోని ప్రమాదకరత సమస్యలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన పద్ధతులే దానికి ప్రజల శాక్ష్యాలు.

ఈ సమస్యలో ప్రతి ఒక్కదాని విషయంలోను కాంగ్రెస్ అవకతవకగా వ్యవహరించడంతో ప్రతిది విషమించి, రాజకీయ సంక్షోభానికి దారి తీస్తున్నది.

ఉభయ కమ్యూనిస్టుపార్టీల బలాబలాలు

ప్రశ్న:-దేశంలో కమ్యూనిస్టులలో ఒకవర్గానికి మీరువాయకులుకదా మీపక్షం బలపడటంలో ఇంతవరకు సాధించిన అభివృద్ధి సంతృప్తికరమేనా?

డాంగే:- రెండుగా చీలిపోయిన పిమ్మట మాపక్షం సంస్థాపరంగాను, రాజకీయ దృక్పథంలో విస్పష్టత విషయంలోను చాలా మెరుగుపడింది. నేడు దేశంలో పరిస్థితులలో సరి అయిన మా సోషలిస్టు వర్గం గురించి ప్రజలు నేడూ బాగా అర్థం చేసుకొంటున్నారు. అన్ని రాష్ట్రాలలో మేము బలపడుతున్నాము.

ఇ.ఎమ్.ఎస్:- కనపర్చి సాధించిన అభివృద్ధితో సంతృప్తి చెందటం పదేపదే సాధ్యపడదు. ఎప్పటికప్పుడు ఇంకా ఇంకా అభివృద్ధి సాధించాలనే కాంక్షిస్తాడు.

అయినా మేము ఇంతవరకు ఎదుర్కొవలసి వచ్చిన విషమ పరిస్థితుల దృష్ట్యా మేము సాధించిన అభివృద్ధి బృహత్తరం.

మరోపార్టీకి ఇట్టి చిక్కులు పర్వడి ఉంటే ఎలా పరిణమించేదో చెప్పడం అసాధ్యం.

ప్రశ్న:-విచ్ఛిత్తి అనేది నేడుదేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధానమైన విపత్తుగా తరుచూ అందరూ అంటున్నారు. మీరు ఏకీభవిస్తారా?

అమెరికన్ సామ్రాజ్య వాదమే అన్నిటికన్నా ప్రమాదం

డాంగే:-అది నిజంకాదు. అమెరికన్ సామ్రాజ్య వాదులు, భారత దేశంలోని వారిమిత్రులు అన్నిటికన్నా మించిన ప్రమాదం:

ఇ.ఎమ్.ఎస్:-ఈ ప్రశ్న అడిగినతీరూ సవ్యమైనదికాదు నానాటికీ దేశసంపదను వనరులకు అమెరికన్ సామ్రాజ్య వాదులకు తాకట్టు పెడుతున్న పాలక దేశంలో అత్యంత అభివృద్ధి నిరోధక, తిరోగామి శక్తులపై ఆధారపడినపార్టీ దేశీయ గుత్తవ్యాపారవర్గాల అభిమతాలకు తలొగ్గుతున్న పార్టీపాలన అవిచ్ఛిన్నంగా సాగుతుండటమే అన్నిటికన్నా మించిన ముప్పు. దేశం చిన్నాభిన్నంగా కావటమనేది కాంగ్రెసీ ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన జాతివ్యతిరేక విధానాల సహజపరిణామం.

వామపక్ష మిశ్రమ మంత్రి వర్గాల స్థాపనావకాశాలు

ప్రశ్న:- అద్వితీయ భావి లోపరాష్ట్రంలోనైనా మితవాద లేక అతివాద కమ్యూనిస్టుపార్టీ కాని, లేక రెండు కానిమంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదా?

డాంగే:- కేరళలో మంత్రివర్గం స్థాపిస్తాయనిఆశిస్తున్నాయి. బెంగాల్ లో కూడా ప్రజాస్వామిక మిశ్రమ మంత్రి వర్గం ఏర్పాటు కావచ్చు. అయితే మా పార్టీ ఒంటిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మేము కాంక్షించటంలేదు.

ఇ.ఎమ్.ఎస్:- అవకాశాల సంగతి అట్లా ఉండగా, ఏ రాష్ట్రంలోనైనా కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలనేది మా విధానంకాదు. కాంగ్రెస్ మంత్రివర్గాలను. కమ్యూనిస్టు సోషలిస్టు. తదితర ప్రజాస్వామిక శక్తుల విస్తృత ప్రాతిపదికపై నెలకొల్పాలనేదే మా విధానం.

ప్రధాని ఎన్నిక సమస్య

ప్రశ్న:- ప్రధాన మంత్రిని ఎన్నుకొనే విషయంలో మీ పార్టీ ఎవరిని బలపరుస్తుంది?

డాంగే:- మంత్రివర్గ నిర్మాణానికి కావలసిన బలంతో పార్టీ నెగ్గుతుందో వేచిచూద్దాం.

ఈసారి పరిస్థితి గతపర్యాయం ఉన్నదానికి పూర్తిగా భిన్నమైనది. ఈసారి మేము ఎవరినీ ఎంపిక చేయవలసిన అవసరం కలుగక పోవచ్చు.

ఇ.ఎమ్.ఎస్:- గుడ్డిలో మెల్ల అనే సూత్రం ప్రాతిపదికపై కాంగ్రెసులోని ఈవ్యక్తినో, అవ్యక్తినో మాపార్టీ బలపరిచే ప్రసక్తే లేదు. మాపార్టీ ఎల్లప్పుడు కాంగ్రెసుకువ్యతిరేకంగాపోరాడుతుంది.

సైనిక నియంతృత్వం ఏర్పడే అవకాశం

ప్రశ్న:- ఏదో ఒకనాటికి భారత దేశంలో సైనిక నియంతృత్వం ఏర్పడే అవకాశం ఉన్నదని మీరు భావిస్తున్నారా?

ఇ.ఎమ్.ఎస్:- ఇది ఎవరో అనుమానించడం సమంజసంకాదు. దేశంలో సైనిక నియంతృత్వం స్థాపనకు కృషిచేస్తున్న శక్తులు ఇప్పటికే ఉన్నాయి అయితే వారి అభిమతం నెరవేరేటంతగా ఆ శక్తులు బలపడలేదు.

పాదయాత్ర జరుపుతూ మీనన్, వార్వేలు ఎదురుపడ్డ ఉదంతం

బొంబాయి, ఫిబ్రవరి 10 (పిటిఐ)

ఈశాన్య బొంబాయిలోక్ సభనియోజక వర్గంలోని ముంబోంబు పోటీలో అభ్యర్థులైన శ్రీ పి.కె. కృష్ణమీనన్ శ్రీ ఎస్. జి. బార్వే నేటి ఉదయం కుర్లా ప్రాంతంలో తటస్థపడ్డారు

ఈప్రత్యర్థులిద్దరూ వోటర్ల సుకలును కోవడానికై ఇంటింటికితిరుగుతున్నారు ఈ పేటలో వీరు "పాదయాత్ర" చేస్తున్నారు. ఒకరుఉనికి మరొకరు సహించలేకపోతున్నారు శ్రీబార్వేను చూడడంతోనే శ్రీ మీనన్ ముందుకువెళ్ళి ప్రేమ పూర్వకంగా మందహాసంచేస్తూ ఆయనను కౌగిలించుకొన్నారు.

కొద్దిసేపు మాట్లాడుకొన్న తరువాత ఈ ప్రత్యర్థులిద్దరూ తమ ప్రచారాన్ని కొనసాగించుకోవడానికై ఎవరి దారిని వారు వెళ్ళారు.

నగరంలో నేడు

ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో జరిగే సర్వోదయ కార్యకర్తల సమావేశంలో శ్రీ భీమసేన్ సచార్ ప్రసంగిస్తారు.

టెండరు నోటీసు

సూపరింటెండెంటు క్యాటిల్ బ్రీడింగు ఫాము కంపాసాగర్ మిరియాలగూడ వారిచే ఈ దిగువ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) టవర్ హెడ్ టాంకు — 9000—00
(2) నీళ్ళ గాది — 1000—00

టెండరు ఫారము ఖరీదు రు. 5.10 పై మరియు టెండరు ఫారము స్వీకరించు ఆఖరు తేదీ 20-2-1967 సాయంకాలము 2 గంటలవరకు తీసుకొనబడును. టెండర్లు తెరచు తేది 20-2-1967 సాయంకాలము 4 గంటకు జరుగును. మరియు 14-2-1967 నుండి ఇతర వివరములు, షరతులు తెలుసుకొన గోరువారు ఆఫీసు పని కాలములో తెలుసుకొన వచ్చును టెండర్లు అనుమతించుటకు తిరస్కరించుటకు సూపరింటెండెంటు వారికి సర్వహక్కులు గలవు.

సూపరింటెండెంటు
క్యాటిల్ బ్రీడింగ్ ఫాము
కంపాసాగర్
మిరియాలగూడ

(R-4177)

కరీంనగర్ పార్లమెంటు సీటుకు చెందిన

జామారెడి, సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ బుగ్గారం, జగిత్యాల, మెట్టుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు మహాశయులకు

విజ్ఞప్తి

నేను పై పార్లమెంటు సీటుకు కండిడేటుగా పోటీచేయుచున్నాను. బి. ఎస్‌సి. వరకు విద్యార్హత కల్గియుంది. ఆరవెల్లి గ్రామపంచాయతి మెంబరుగా, మల్యాల సమితి జాకు కోఆప్టెడ్ మెంబరుగా ప్రాతినిధ్యము కల్గియున్నాను. తమ పవిత్రమైన వోటు పార్లమెంటు (రెండవ) వోటు పత్రములోని సైకిల్ గుర్తుమీదనే ముద్రవేసి నాకు అఖండ విజయము ప్రసాదించగలరని వినయపూర్వకముగా విజ్ఞప్తిచేయుచున్నాను.

ఇట్లు
పి. ఈశ్వరయ్య
మాజీ సర్పంచ్, ఆరవెల్లి,
తా॥ జగిత్యాల

(R-4177)

సులువుగా కుట్టాలంటే... ఉషాతో కుట్టండి